ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 08-06- 2026 | సంపుటి: 17, సంచిక: 65, నిజామాబాద్, పేజీలు : 8, వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## ఎవరు అడ్డొచ్చినా
# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం



మేడ్చల్, జూన్ 7: హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిది ద్దడానికి, ఇతర అన్ని అభివృద్ధి పనులకూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాళ్ల సందులో కట్టె పెట్టి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'మెట్రో, ఆర్‌ఆర్‌ఆర్, మూసీ ప్రక్షాళనకు అడ్డంకులు సృష్టిస్తు న్నావు. –ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీతో చీకటి వ్యవహారం నడుపుతున్నావు. నీవు చెప్పినందు వల్లే మహారాష్ట్ర సీఎం అపాయింట్మెంట్ ఇవ్వడం లేదు. కేంద్రమంత్రుల ను నేను కలుస్తానంటే నీవు ఎందుకు తీసుకెళ్లవు. కిషన్‌రెడ్డి నీ సంగతి చెబుతాం. ఈ నెల 15 నుంచి నీపై కార్యాచరణ ఉంటుంది' అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేంద్రం ధాన్యం కొననందుకే.. రాష్ట్రంలో వంట కొనుగోలులో ఇబ్బందులు వస్తున్నాయని, ఎవరు అడ్డొచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని, రెండోదశ మూసీ ప్రాజెక్ట్‌ను 100 రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు. ఆదివారం ఉప్పల్ భాగాయత్‌లో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. హైదరాబాద్ నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే ఏదోరకంగా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. మెట్రో విస్తరణకు, రీజినల్ రింగ్ రోడ్డుకు, మూసీనది ప్రక్షాళనకు అనుమతులు ఎందు కు రావడం లేదు? ఎవరు ఆపుతున్నారు? సమాధానం చెప్పే బాధ్యత నీకు లేదా అని కిషన్‌రెడ్డిని ప్రశ్నించారు. గుజరాత్‌లో సబర్మతి, ఉత్తరప్రదేశ్‌లో యమునా నది, గంగా నది ప్రక్షాళన చేసినట్లు మేము హైదరాబాద్‌లో మూసీ నదిని ప్రక్షాలన చేయొద్దా అని ప్రశ్నించారు.

గండిపేట నుంచి గోడవెల్లి వరకు 52 కిలోమీటర్ల మూసీనది ప్రక్షాళన చేస్తే పర్యాటక పరంగా అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. న్యూయార్కులో నది ఒడ్డున అపార్ట్మెంట్లు కోట్ల విలువ చేస్తుంటే, హైదరాబాద్‌లో మూసీనది ఒడ్డున మురికి నీటి వల్ల ధరలు పెరగడం లేదన్నారు. నల్గొండ జిల్లాలో మూసీ మురుకు నీటితో పాటు, ఫ్లోరైడ్ నీటితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నీరు తాగితే అబార్షన్లు అవుతాయి అనే ఉద్దేశంతో కొత్తజంటలను హైదరాబాద్ నగరానికి పంపుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. నిర్వాసితులకు ఇల్లు పోతే ఇల్లు ఇస్తామని, ఆ కుటుంబానికి విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. నాగోల్ నుంచి గౌరవెల్లి వరకు రెండోదశ మూసీ ప్రక్షాళన 100 రోజుల్లో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తూ తెలంగాణలో పడిన ధాన్యంలో సగం కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయనందున ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు.

ధాన్యం కొనుగోలులో వివక్ష ఎందుకు చూపుతున్నారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి వ్యవహారాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీతో చీకటి వ్యవహారాలు నడుపుతున్నారని, ఆ పార్టీ నాయకులే అంటున్నా రని సీఎం అన్నారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని విమర్శించారు. తుమ్మిడి హట్టి విషయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి ప్రయత్నించానని, అపా యింట్మెంట్ ఇవ్వవద్దని కిషన్‌రెడ్డి చెప్పడం వల్ల తనకు అపాయింట్మెంట్ దొరకలేదని అన్నారు. అభివృద్ధి పనుల విషయమై కేంద్రమంత్రులను కలుస్తానంటే ఎందుకు తీసుకెళ్లడం లేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత ఆయనకు ఉందని అన్నారు. ఈ నెల 15 తర్వాత కార్యాచరణ ఉంటుందని, 'నీ సంగతి చెబుతాం' అని అన్నారు.



## 'కాంగ్రెస్ పోవాలి..
# కేసీఆర్ రావాలి
## - రేవంత్ రెడ్డి ఓ నయా హిట్లర్

**-ఉచిత విద్యుత్‌కు రేవంత్ ఉరితాడు**
**- కేసీఆర్ హయాంలో భూమికి బంగారం ధర**
**-బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**

పెద్దపల్లి,జూన్ 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను,విద్యార్థులను పూర్తిగా నిరాశపరిచిందని,ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజల్లో ఈ పాలనపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందని బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వంద సీట్లకు పైగా గెలిచి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని,ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పోవాలి..కేసీఆర్ రావాలి అనే నినాదం మార్మోగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లిలో గల తిరుమల గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గస్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డిలతో కలిసి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు బంధు,రైతు బీమా వంటి కీలక సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిచిపోయాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నింటినీ ఈ ప్రభుత్వం అటకెక్కించిందని,ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఆపేసి 30 లక్షల మంది

తరువాయి 2వ పేజీలో...



# ప్రతీ ఎకరానికి సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం

**-మంత్రి లక్ష్మణ్ కుమార్**

గొల్లపల్లి, జూన్ 07 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండలంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు సీఎం ఆర్ ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో రూ. 7.65 లక్షలతో పెద్ద చెరువు తూము మరమ్మత్తు పనులకు మంత్రి అడ్లూరి కుమార్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అనేక సాగు నీటి ప్రాజెక్టు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేయకపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# అభివృద్ధి పనులు నాణ్యతతో గడువు లోగా పూర్తి చేయాలి

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క -రూ. 3.15 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం**
**-రూ. 33 కోట్లతో రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల అనుసంధాన పనులకు భూమిపూజ**
**-50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి.**

ఖమ్మం /ముదిగొండ,
జూన్ 07( ప్రజా కలం న్యూస్ )


క్షేత్ర స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో గడువులోగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముదిగొండ మండలంలోని యడవల్లి గ్రామంలో రూ. 3.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, ముదిగొండ మండల కేంద్రంలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈఆర్వో కార్యాలయ భవనానికి, మండలంలో రహదారులు, భవనాల శాఖ



ఆధ్వర్యంలో రూ. 33 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు రహదారుల అభివృద్ధి పనులకు కూడా ఉప ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. అనంతరం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ముదిగొండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని, గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ భవనం భవనం ఉపయోగపడనుందని తెలిపారు. ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా అందించేందుకు ఈఆర్ఓ భవనం దోహదపడనుందని అన్నారు. ముదిగొండ మండలంలో 33 కోట్లతో చేపట్టిన రహదారుల నిర్మాణం పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు జాతీయ రహదారులతో అనుసంధానం బలోపేతం కానుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహిస్తూ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభలో తీవ్ర ఉద్రిక్తత

**-మాజీ ఎమ్మెల్యే దాసరిపై**
**రూ.23 లక్షల బాకీ కోసం కార్యకర్త నిలదీత**
**-హరీష్ రావు ముందే మాజీ ఎమ్మెల్యేకు చుక్కెదురు**



బీఆర్ఎస్ సభలో రూ. 23 లక్షల బాకీ కోసం కార్యకర్త మనోజ్ గౌడ్ నిలదీత


పెద్దపల్లి,జూన్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో తీవ్ర కలకలం రేగింది. పార్టీ ముఖ్య నాయకుడు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలోనే ఓ క్రియాశీల కార్యకర్త మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై తిరుగుబాటుకు దిగారు. గత ఎన్నికల్లో తాను ఖర్చు చేసిన

తరువాయి 2వ పేజీలో...

## బోయిన్‌పల్లిలో అర్ధరాత్రి విగ్రహాల ప్రతిష్ట,
# భూఅక్రమన కోసమేనా?





కంటోన్మెంట్: జూన్ 7 : ప్రజాకలం ప్రతినిధి.

కాస్త కాళీ స్థలం కనిపిస్తే చాలు భూ అక్రమన దారులు పాగా వేస్తారు.మరి పదులు ఎకరాల భూమి కాళీ ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేము. బోయిన్‌పల్లి పరిధిలోని తోకట్టలో పరిధిలో ప్రభుత్వ, ప్రయివేట్ భూములు అని చేప్పడమే తప్పా అసలు భూయాజమాలు ఎవరు అన్నది తెలియదు. ఇక్కడ భూమి ని దక్కించుకునేందుకు ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే తాజాగా కొద్ది ఈ భూమి కోసం కంటోన్మెంట్ నుంచి అనుమతి ఉందని కౌంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. దీనితో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రే విగ్రహాలను ప్రతిష్టించి భూమి కోసం తమ పంతాన్ని నెగ్గించుకున్నారు. ఇలా విగ్రహాలు ప్రత్యక్షమవడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. బోయిన్‌పల్లి ఎన్ఎమ్‌హెచ్ (టీవీఎ) ఎదురుగా, అంజయ్య నగర్‌ను ఆనుకుని ఉన్న తోకట్ట సర్వే నెంబర్ 157/1 (సీఎస్ 13) స్థలంలో ఎలాంటి నిర్మాణాలని లేవని ఆదివారం తెల్లవారే సరికి యేసుప్రభు సిలువ, బీరప్పలయ్య విగ్రహాలు కొత్తగా వెలిశాయన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గా గడ్డం భరత్ రెడ్డి

ఇబ్రహీంపట్నం జూన్ 07( ప్రజా కలం ప్రతినిధి )



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామానికి చెందిన గడ్డం భరత్ రెడ్డి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గా ఎన్నిక అయ్యాడు. గత సంవత్సరంలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన వ్రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభకనబరచి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గా ఎన్నికయ్యాడు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకుని ప్రస్తుతం హైదరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో విధుల్లో చేరాడు. భరత్ రెడ్డి నిట్ నాగ్ పూర్ లో బిటెక్ (సివిల్ ఇంజనీర్ ) పూర్తి చేసాడు. భరత్ సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. ఒక చిన్న గ్రామంలో జన్మించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గడ్డం భరత్ రెడ్డి ని ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం



మొదటి పేజీ తరువాయి...

పెండింగ్ ప్రాజెక్టులు ఏడాదిలో పూర్తి చేస్తామని వారు తెలిపారు. మండల కేంద్రంలోనీ స్థానికి ఎంపిడిఓ కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయగా 72 మందికి 26,12,000 రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం పోచమ్మ బోనాల కార్యక్రమంలో మంత్రి పాల్గొనగా బైండ్ల పూజారులు మంత్రి కి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలను ఎల్లవేళలా పోచమ్మ తల్లి చల్లగా చూడాలని మంత్రి అడ్లూరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ ,జెల్ల అనిల్, ముస్కూ నిశాంత్ రెడ్డి, రాజేశ్వర్ రావు,వెంకన్న, గౌతమ్ వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లిలో అర్ధరాత్రి విగ్రహాల ప్రతిష్ట, భూఅక్రమన కోసమేనా?

మొదటి పేజీ తరువాయి...

రాత్రికి రాత్రే ఈ విగ్రహాలను ఎవరు ఏర్పాటు చేశారు? ఎందుకు చేశారు? అని చర్చ సాగుతోంది.

తెలియని వ్యక్తులు ప్రతిష్టించార? లేక మరెవరైనా చేశారా అని తెలియదు.ఈ విషయాన్నితెలుసుకున్న స్థానిక ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు.రెండు రోజుల నుంచి ఈ సైట్లో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. ఇంతలోనే ఇలా విగ్రహాలు వెలుగు చూడడంతోఆసక్తి నెలకొన్నది.

ఈ వాల్ కోసం హై కోర్ట్ డిగ్రీ, కంటోన్మెంట్ పరిమిషన్ ఉన్నట్లు సంబంధిత వ్యక్తులు చెప్పడంతో భూమి వారి చేతుల్లోకి వెళ్ళుతుందని చెబుతున్నారు. ఈ పనులు జరుగు తుండగా కొందరు కావాలనే రాత్రికి రాత్రే విగ్రహాలను ప్రతిష్టించారని వినికిడి.విలువైన ఈ స్థలాన్ని ఆక్రమించుకు నేందుకే కొందరు రాత్రిపూట విగ్రహాలను ఏర్పాటు,సిలువను చేశారనే అనుమానాలు ఉన్నవి.విలువైన ఈ భూమిని ఆక్రమించేందుకు ఇలా చేశారా? లేక మారేమైన కోణం ఉందా అన్నది తెలియాల్సి ఉన్నది.ఈ భూమి పై స్థానికులు, నవాబు కుటుంబ సభ్యులు, రాజకీయ నేతలు,ఇతరులు ఎవరికి వారు ఆశగా ఎదురు చూస్తున్నారు. భూమీచుట్టూ కౌంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడంతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. ఇప్పటికే ఈ భూమి కోసం పరోక్షంగా పోరాటం చేస్తున్న వారు ఉన్నారు.. కాగా, ఈ భూమి కోసం ఎంత మంది బయటకు వస్తారు? తెర వెనకాల ఎంత మంది కసరత్తు చేస్తున్నారు అన్నది తెలియదు. ఇక రాత్రికి రాత్రి విగ్రహాలు ఏర్పాటుతో పరిస్థితులు తారుమారు అయ్యాయి. ఈ విషయం తెలుసు కున్న స్థానిక అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందని అందరు ఆసక్తిగా చూస్తున్నారు.నిజమైన భూ యాజమాన్యం ఎవరు? హక్కు దారులు ఎవరు అన్నది మాత్రమే తెలియాల్సి ఉంది. భూమి కోసం పోరాటం చేస్తున్న వారి శ్రమ పలిస్తుందా? లేదా అన్నదానికి కాలమే సమాధానం చెప్పనుండి..

## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, జూన్ 7 (ప్రజా కలం ప్రతినిధి)

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మూసీనది ప్రక్షాళనలో పేదవారికి నష్టం చేయబోమని తెలిపారు. కేంద్ర సాయం లేకు న్నా, గత ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసినా సంక్షేమ పథకాలు కొనసాగి స్తున్నామన్నారు. మహిళల కు ఉచిత ప్రయాణం 6 నెలలు కొనసాగదని కొందరు విమర్శించారని, కానీ రెండున్నర ఏళ్లయినా కొనసాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, అనిల్ యాద వ్, చామల, ఎమ్మెల్యేలు బండారు లక్ష్మారెడ్డి, శ్రీగణేష్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కలెక్టర్ మనుచౌదరి, మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మై నంపల్లి హనుమంతరావు, డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, రజిత పరమేశ్వ ర్‌రెడ్డి, హరివర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి

మొదటి పేజీ తరువాయి...

ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు.కరోనా కష్టకాలంలోనూ కేసీఆర్ రైతుబంధు నిధులు ఆపకుండా 11 విడతల్లో రూ.73వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తే,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత యాసంగి పంటకు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు.ఎన్నికల సమయంలో దేవుళ్లపై ఒట్లు వేసి చెప్పిన రూ.2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా కాలేదని, రుణమాఫీ కోసం రూ.35 వేల కోట్లు అవసరమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,బడ్జెట్‌లో కేవలం రూ. 20 వేల కోట్లు మాత్రమే కేటాయించి రైతులను దగా చేసిందని ధ్వజమెత్తారు.ఎల్ఐసీకి ప్రీమియం కట్టకపోవడం వల్ల గత నాలుగు నెలలుగా రైతు బీమా పథకాన్ని నిర్వీర్యం చేశారని,చనిపోయిన 3వేల మంది రైతుల కుటుంబాలకు ఐదు లక్షల సాయం అందకుండా ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రహస్యంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 8 ద్వారా రైతు డిస్కాం ఏర్పాటు చేసి,కేసీఆర్ ఇచ్చిన 24 గంటల ఉచిత విద్యుత్‌కు రేవంత్ రెడ్డి ఉరివేయబోతున్నారని హరీష్ రావు హెచ్చరించారు.ఈ విధానం అమల్లోకి వస్తే వ్యవసాయానికి కేవలం పగటిపూట 7 నుండి 8 గంటలు మాత్రమే సోలార్ విద్యుత్ వస్తుందని, రాత్రి వేళల్లో కరెంట్ ఉండదని స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి తాను రైతు బిడ్డనని చెప్పుకుంటూనే ఉన్న కరెంట్ ఊడగొడుతున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రతి మండలానికి గోడౌన్లు కట్టించి ఎప్పుడూ ఎరువుల కొరత రాకుండా చూశామని,కానీ ప్రస్తుతం ప్రభుత్వం ఎరువుల సరఫరాలో విఫలమవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎరువుల కోసం లైన్లలో నిలబడి లాఠీచార్జీలు తినే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.క్షేత్రస్థాయిలో రైతులు పండించిన వడ్లు,మక్కజొన్నను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,45 రోజుల పాటు కల్లాల్లోనే ధాన్యాలు పేరుకుపోయినా స్పందించడం లేదని దుయ్యబట్టారు.చాలా చోట్ల సంచులు దొరకక రైతులు స్వయంగా బస్తాలు కొనుగోలు చేసి పంటను నిల్వ చేసుకోవాల్సిన దుస్థితి వచ్చిందని,కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగితే,కాంగ్రెస్ వచ్చాక రైతు గౌరవంతో పాటు భూమి విలువ కూడా పడిపోయిందని ఆరోపించారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతూ రేవంత్ రెడ్డి నయా హిట్లర్ లా వ్యవహరిస్తున్నారని హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.స్వయంగా రేవంత్ రెడ్డే తనకు హిట్లర్ అంటే ఇష్టమని,హిట్లర్‌ను చూసే హైడ్రా తెచ్చానని చెప్పుకోవడం ఆయన అహంకారానికి,నెత్తికెక్కిన అధికారం మత్తుకు నిదర్శనమన్నారు.నాడు పేదల బతుకులను ఊచకోత కోసిన హిట్లర్‌కు పట్టిన గతే ఈ నయా హిట్లర్ రేవంత్ రెడ్డికి పడుతుందని,తెలంగాణ ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి చేసే అవినీతి, అరాచకాలకు భవిష్యత్తులో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు కూడా ప్రజలకు తలదించుకుని క్షమాపణలు చెప్పుకోవాల్సి వస్తుందని అన్నారు.ఒకపక్క ఇచ్చే పథకాలు ఎగ్గొడుతూనే,మరోపక్క భూముల రిజిస్ట్రేషన్ ఫీజులు,మోటార్ సైకిల్ టాక్స్,మద్యం ధరలు,ఆర్టీఏ టాక్స్‌లు పెంచి ప్రజలపై విపరీతమైన భారం మోపారని విమర్శించారు.రేవంత్ రెడ్డి తల కిందికి పెట్టి కాళ్ళు మీదికి పెట్టినా మళ్లీ గెలిచేది లేదని,రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే సరైన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చిరుమల రాకేష్ కుమార్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈద శంకర్ రెడ్డి, సి.సత్యనారాయణ రెడ్డి,రఘువీర్ సింగ్,గంట రాములు యాదవ్, మమతా రెడ్డి,ఎర్రోళ్ల శ్రీనివాస్,కటారి రేవతి రావు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తోపాటు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభలో తీవ్ర ఉద్రిక్తత



మీడియా ముందు తన గోడును విన్నవించుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్త మనోజ్ గౌడ్

మొదటి పేజీ తరువాయి...

23 లక్షల రూపాయల బాకీని తీర్చకుండా రెండేళ్లుగా తనను ముప్పుతిప్పలు పెడుతున్నారంటూ సభలోనే నిలదీసే ప్రయత్నం చేయడం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే.. సుల్తానాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆదివారం పెద్దపల్లిలో జరిగిన పార్టీ సభకు హాజరయ్యారు.హరీష్ రావు వేదికపై ఉన్న సమయంలోనే మనోజ్ గౌడ్ స్టేజ్ ముందుకు వచ్చి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వల్ల తనకు జరిగిన అన్యాయాన్ని వివరించే ప్రయత్నం చేశారు. దీంతో అప్రమత్తమైన స్థానిక పోలీసులు,పార్టీ గార్డులు మరియు ఇతర కార్యకర్తలు అతడిని అక్కడి నుంచి బలవంతంగా వెళ్లగొట్టేందుకు ప్రయత్నించడంతో సభా ప్రాంగణంలో కాసేపు తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.అనంతరం బాధితుడు మనోజ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రచారం కోసం రాత్రికి రాత్రి మహారాష్ట్ర నుండి నాలుగు పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లను తెప్పించి,నియోజకవర్గమంతటా 40 రోజుల పాటు తిప్పినట్లు పేర్కొన్నారు.దీనితో పాటు బొలెరో వాహనాలు,ఆటోలు,డ్రైవర్ల ఖర్చులు మరియు ఇతర ప్రచార బాధ్యతలను తానే స్వయంగా చూసుకున్నట్లు తెలిపారు.తన బావమరిది ఊరిలో చేసిన కాంట్రాక్ట్ పనికి సంబంధించిన 15 లక్షల ప్రభుత్వ బిల్లు డబ్బులతో పాటు,తన కూతురి పేరిట ఉన్న రూ.8 లక్షల విలువైన గోల్డ్ బాండ్లను కూడా విత్‌డ్రా చేసి మొత్తం రూ.23 లక్షలు ఈ ఎన్నికల కోసం ఖర్చు చేసినట్లు మనోజ్ గౌడ్ తన ఆవేదనను వెళ్లగక్కారు.ఈ అప్పుల కారణంగా గత రెండున్నరేళ్లుగా తాను,తన భార్యాపిల్లలు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నామని మనోజ్ గౌడ్ కన్నీరుమున్నీరయ్యారు.బాకీ డబ్బుల కోసం దాసరి మనోహర్ రెడ్డి ఇంటి చుట్టూ వందల సార్లు తిరిగినా పురుగులా చూశారే తప్ప స్పందించలేదని ఆరోపించారు.పార్టీలోని ముఖ్య నేతలందరికీ ఈ విషయం తెలిసినా ఎవరూ న్యాయం చేయలేదని,ఇప్పుడు అప్పులవాళ్లు తన పీక మీదకు రావడంతో ఏం చేయాలో తోచక, చివరకు తన భార్యతో కలిసి హరీష్ రావును కలిసి న్యాయం అడగడానికే ఇక్కడికి వచ్చినట్లు స్పష్టం చేశారు.అధికారం పోయినా పార్టీ కోసం నిలబడి పనిచేస్తున్న తమలాంటి కార్యకర్తలకు ఇలాంటి ద్రోహం చేయడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు.

# కార్మికుల ఆరోగ్య భద్రతపై ఈఎస్ఐ నిర్లక్ష్యం?..

**-ఈఎస్ఐ నిర్వీర్యంపై సిఐటియు ఆగ్రహం..**

**-రామచంద్రపురం ఆసుపత్రిలో సదుపాయాల డిమాండ్..**

**-లక్షల మంది లబ్ధిదారులు ఇబ్బందుల్లో..**

**-త్వరలో చర్యలు చేపడతామని హామీ..**



పటాన్‌చెరు, జూన్ 7 (ప్రజా కలం) ప్రతినిధి

కార్మికుల ఆరోగ్య భద్రతకు ఉద్దేశించిన కార్మిక రాష్ట్ర బీమా పథకం బలోపేతం కావాల్సిన అవసరం, సిఐటియు ఆగ్రహం. దేశవ్యాప్తంగా కార్మికులు వారి కుటుంబ సభ్యుల వైద్య భద్రత కోసం ఏర్పాటు చేసిన కార్మిక రాష్ట్ర బీమా పథకం ఈఎస్ఐ ప్రధానంగా తక్కువ వేతన కార్మికులకు ఉచిత వైద్య సేవలు, ఆసుపత్రి చికిత్స, ఔషధాలు, అత్యవసర వైద్య సదుపాయాలు అందించేందుకు రూపొందించబడింది. పరిశ్రమల్లో పనిచేసే లక్షలాది కార్మికులకు ఇది కీలక రక్షణగా ఉండాల్సిన ఈ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉండగా, ప్రస్తుతం దాన్ని బలహీనపరుస్తున్నారని సిఐటియు నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకానికి కేటాయించాల్సిన నిధులను లబ్ధిదారుల సంక్షేమానికి వినియోగించకుండా, వ్యవస్థను ఇతర నిర్మాణాలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సిఐటియు సీనియర్ నాయకుడు ఎం.డి. వాజిద్ అలీ తీవ్రంగా ఆరోపించారు. రామచంద్రపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విభాగం, డిజిటల్ ఎక్స్-రే, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి కీలక వైద్య సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, సిఐటియు నేతలు ఎం.డి. వాజిద్ అలీ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాజిద్ అలీ మాట్లాడుతూ, రామచంద్రపురం ఈఎస్ఐ ఆసుపత్రి పరిధిలో సుమారు 3.5 లక్షల మంది బీమా సభ్యులు ఉండగా, వారి కుటుంబాలతో కలిపి దాదాపు 20 లక్షల మంది లబ్ధిదారులు ఈ సేవలపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. అయితే సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి అత్యాధునిక పరీక్షల కోసం వీరంతా సన్నత్‌నగర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపైనే ఆధారపడాల్సి వస్తోందని, దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. సన్నత్‌నగర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోజుకు సుమారు 100 మంది రోగులకు అవసరమైన స్కానింగ్ సేవలు ఉండగా, కేవలం 60 మందికే సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. మిగిలిన రోగులు రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు అవసరమైన ప్రత్యేక మందుల కోసం నాచారం ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందని, రామచంద్రపురంలో చికిత్స పొందిన తర్వాత కూడా మరోసారి దూరప్రాంతానికి వెళ్లడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో మాదిరిగా రామచంద్రపురం ఆసుపత్రిలోనే ప్రత్యేక ఔషధాలు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డిస్పెన్సరీలు పనిచేసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని, పరిశ్రమల ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని కూడా సిఐటియు నేతలు కోరారు. ఈ సమస్యలపై స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రమేష్ బాబు, రాష్ట్ర వైద్య సేవల శాఖ డైరెక్టర్ అనుమతి తీసుకుని అవసరమైన సదుపాయాల కల్పనకు త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పటాన్‌చెరు ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు, ఈఎస్ఐ మాజీ బోర్డు సభ్యుడు బి. అర్జున్, నాయకులు వీరాస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## నేడు మధ్యాహ్నం 3 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులకు 'ప్రజా దర్బార్'

**- వరంగల్ క్రాస్ రోడ్డు సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ మైదానంలో నిర్వహణ**

**- వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**

పాలేరు జూన్ 07( ప్రజా కలం న్యూస్)



పాలేరు సామాన్యుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే సంకల్పంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమం పాలేరు నియోజకవర్గంలో విజయవంతంగా జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి వినతులు స్వీకరిస్తుండటంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా రేపు (సోమవారం) మధ్యాహ్నం 3:00 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు ప్రాంతంలో గల సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ మైదానంలో చివరి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ దర్బార్‌కు మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 25, 26, 27, 28, 29 వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

వేదికలపైనే పరిష్కారం!

ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఈ వేదికపై అందుబాటులో ఉంటారు. ప్రజల ప్రతి విన్నపాన్ని నేరుగా పర్యవేక్షిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. పైన పేర్కొన్న 17 వార్డుల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఐదు దశాబ్దాల రైతన్నల కల నెరవేర్చాలి

**ముల్కనూర్ వద్ద ప్రతిపాదిత స్థలంలోనే మున్నేరు ప్రాజెక్టు నిర్మించాలి...**

**మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తాగు,సాగునీరు అందించాలి...**

**మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం మండల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది...**

**మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం అన్యాయం...**

మహబూబాబాద్ -ప్రజాకలం-జూన్ 07:-పూర్వపు ఖమ్మం జిల్లా, ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, ముల్కనూర్ గ్రామం వద్ద మున్నేటిపై మున్నేరు ప్రాజెక్టు నిర్మించాలని ప్రజలు,రైతులు,అఖిలపక్ష పార్టీల నాయకులు కోరుతున్నారు. మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వ్యవసాయానికి నీరు అందుబాటులో ఉంటుంది. ఇది స్థానిక రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం గార్ల మండల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. 1969లో అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య రూ. ఒక లక్ష రూపాయల నిర్మాణ వ్యయంతో చంద్రగిరి ప్రాజెక్టుగా నామకరణం చేసి సర్వే ప్రారంభించారు.1985 లో తెలుగుదేశం ప్రభుత్వం పాకాల యేరు, బయ్యారం పెద్ద చెరువు అలిగేరును కలిపి రెండేర్లగడ్డ ప్రాజెక్టుగా నామకరణం చేసి రు.10 లక్షల రూపాయలకు పెంచి సర్వే చేపట్టారు. పది సంవత్సరాల అనంతరం తిరిగి మున్నేరు ప్రాజెక్టుగా పేరు



మార్చుతూ నిర్మాణ ఖర్చులను కోటి రూపాయలకు పెంచుతూ సర్వే చేపట్టారు. మండల ఏజెన్సీ ప్రజల ఉద్యమ ఫలితంగా 2009లో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రూ.136 కోట్ల నిధులతో మధ్య తరహా ప్రాజెక్టుగా ప్రతిపాదించారు. జీవో నెంబర్ 1076 ప్రకారం రు. 36 కోట్లు ప్రాజెక్టు పనుల నిమిత్తం మంజూరు చేసిన ఆచరణ సాధ్యం కాలేదు.అప్పటి ఖమ్మం జిల్లాలోని గార్ల, బయ్యారం, కారేపల్లి,కామేపల్లి,ఖమ్మం రూరల్, వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, కురవి, ములకలపల్లి, డోర్నకల్ తదితర ప్రాంతాలకు తాగు, సాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు సర్వేను చేశారు. ఖమ్మం,వరంగల్ రెండు జిల్లాల్లోని సరిహద్దు గిరిజన ప్రాంతాల్లోని 56 రెవెన్యూ గ్రామాల 35 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో సర్వే జరిపారు. అయినప్పటికీ ప్రాజెక్టు కోసం వేసిన శిలాఫలకాలు శిథిలమైపోయిన ప్రాజెక్టు నిర్మాణం చేయకపోవడం శోచనీయం. 50 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మున్నేరు ప్రాజెక్టును పెండింగ్లో ఉంచి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేస్తూనే ఉన్నారు. మున్నేరు ప్రాజెక్టును జీవోలకు,సర్వేలకు పరిమితం చేసి ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలకు సాగు,తాగునీరు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును ఏజెన్సీ,గిరిజన ప్రాంతాలకు రాకుండా చేయడమే కాక మున్నేరు నీళ్లను సైతం ఏజెన్సీ,గిరిజన ప్రాంతాలకు రాకుండా చేసే కుట్రలో భాగంగానే మున్నేరు నీటిని సీతారామ కెనాల్ ద్వారా పాలేరుకు తరలించడానికి జీవో నెంబర్ 98 ని విడుదల చేస్తూ 162 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడానికి సిద్ధపడిందని ప్రజలు, అఖిలపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.రు.100 కోట్ల రూపాయలతో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే గార్ల,డోర్నకల్, కారేపల్లి, కామేపల్లి, ఖమ్మం రూరల్ మండలాలకు సాగు తాగునీరు అందుతుంది. పాలక ప్రభుత్వాలు ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల పట్ల వివక్షపూరితమైన వైఖరి అవలంబిస్తున్నట్లు కనపడుతుంది. ఇప్పటికైనా జీవో నెంబర్ 98ను రద్దు చేసి, మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తాగు, సాగు అందించాలని ప్రజలు కోరుతున్నారు. 1969 నుండి 2009 వరకు గత పాలకులు చేపట్టిన సర్వేలను అనుసరించి అంచనా వేసి తప్పనిసరిగా ముల్కనూర్ వద్దనే మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ప్రజలు, రైతులు, అఖిలపక్షం డిమాండ్ చేస్తుంది.



## రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన మునిలత కుటుంబాన్ని పరామర్శ

### -పరామర్శించి 10.000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించిన మంత్రి

ఎండపల్లి, జూన్ 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక మునిలత తేదీ 05.06.2026 శుక్రవారం రోజున రాజారాంపల్లి వద్ద లారీ ఢీకొని చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక మునిలత మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆదివారం రోజున వారి కుటుంబ సభ్యులని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామ ర్శించటం జరిగింది. మంత్రి మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 10,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయటం జరిగింది. వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, చర్లపల్లి గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య-మొగిలి, ఉపసర్పంచ్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు మహేష్, పత్తిపాక శ్రీధర్, సత్యం, నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతి చెందిన మునిలత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ కి సెలెక్ట్ అయిన తరాల్ల అరుణ్ కు శాలువాతో సన్మానం

ధర్మారం, జూన్ 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన తరాల్ల



అరుణ్ కుమార్, ఈ మధ్య ఆర్మీ సోల్జర్ గా సెలెక్ట్ అయిన తెలిసినదే అయితే ఈ రోజున బీజేపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు వారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమం లో భారతదేశానికి సేవ చేయడం ఎంతో ధైర్య సహసాల తో కూడిన ఉద్యోగమని వారన్నారు ప్రతి ఒక్కరు భారత్ మాతాకీ జై భారతదేశాన్ని కాపాడే వారు ప్రతి పౌరునిగా బాధ్యత గా చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు, కేంద్రం లో బీజేపి అధికారం లో ఉండడం చాలా సంతోషకరమని ప్రతి ఆర్మీ కష్టంతో కూడిన ఉద్యోగం కాబట్టి అతనికి ధైర్యం సాహసల తో దేవుడు ఆయురారోగ్యాల తో ఉండాలని వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పే విధంగా బీజేపి పార్టీ అండగా ఉంటదన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపి నాయకులు దేవి రాజలింగు, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాడెం మల్లేశం, మల్యాల వెంకటేశం, సబ్బు శేఖర్, మేడి మల్లేశం, బండారి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో బహుజన గర్జన.. జూన్ 26న భారీ బహిరంగ సభ!

### 90 శాతం ప్రజల సామాజిక న్యాయం, రాజ్యాధికారమే ధ్యేయంగా జాక్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

భూపాలపల్లి, జూన్ 7 ప్రజాకలం ప్రతినిధి :

ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో, ఈ నెల 26వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ, డిగ్రీ కాలేజీ వెనుక గల కూరగాయల సంత ప్రాంగణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆదివారం జాక్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తరతరాలుగా దోపిడీకి గురవుతున్న 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు సామాజిక న్యాయం, రాజకీయ అధికారం దక్కడమే ధ్యేయంగా ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పూలే, అంబేద్కర్, కాన్షీరాంల ఆశయాల సాధన కోసం, భూస్వామ్య శక్తుల కబంధ హస్తాల నుండి జిల్లాను విముక్తి చేయడానికి బహుజన ప్రజలందరూ ఈ మహాసభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ , జాక్ కన్వీనర్ రాదండి దేవేందర్, కో-కన్వీనర్ అజ్మీరా సమ్మయ్య నాయక్, జోగుల సమ్మయ్య, ముత్యాల రవికుమార్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, పెంట సదానందం యాదవ్, మేకల సుమన్, కొత్తూరు రవీందర్ తదితర ముఖ్య నేతలు పాల్గొనున్నట్లు వివరించారు.




# పొలాల్లో అంటుకున్న మంట లను సమయ స్ఫూర్తితో మంటలను ఆర్పిన పోలీస్

### -శెకల్ల గ్రామస్తుల సహకారంతో, మంటలను ఆర్పిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సంబేట శేఖర్

### -రైతుల పొలాల్లో వరి కొయ్యలకు నిప్పంటించ వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎస్సై జి సతీష్

బుగ్గారం, జూన్ 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలం శెకల్ల గ్రామం లో తేదీ 07.06.2026 శెకల్ల గ్రామ శివారు లో గుర్తు తెలియని వ్యక్తి నిర్లక్ష్యంగా వరి కొయ్యలకు నిప్పంటించడం తో మంటలు వేగంగా వ్యాపించి పలు ఎకరాల వ్యవసాయ భూములకు మంటలు వ్యాపించాయి. ఇట్టి మంటలు సమీపంలోని నివాస గృహాల వరకు చేరుకోవడం తో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన లకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ సంబేట శేఖర్ ఘటన విషయాన్ని బుగ్గారం ఎస్సై జి. సతీష్ కు తెలియజేయగా వారి ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ సంబేట శేఖర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని తన సమయస్ఫూర్తితో గ్రామస్తుల సహకారం తో మంటలను అదుపు లోకి తీసుకువచ్చి పూర్తిగా మంటలను ఆర్పివేశారు. పోలీసుల తక్షణ స్పందన గ్రామస్తుల సహకారం తో మంటలు పెద్ద ప్రమాదం తప్పి ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపు లో ఉండి ప్రశాంతంగా ఉందని బుగ్గారం ఎస్ఐ జి సతీష్ తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి వేసవి కాలం లో పొలాలు, గడ్డి ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లో నిర్లక్ష్యంగా నిప్పంటించవద్దని అగ్ని



ప్రమాదాలు సంభవించి ప్రజా, వ్యక్తిగత ఆస్తులకు నష్టం కలిగే అవకాశం ఉంది. కాబట్టి అగ్ని ప్రమాదాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై జి సతీష్ హెచ్చరించారు. గమనిక నిర్లక్ష్యంగా నిప్పంటించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని సంబంధిత శాఖ చే 5,000/- రూపాయల వరకు జరిమానా విధించబడునని బుగ్గారం ఎస్సై జి సతీష్ తెలిపారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే తెలంగాణ వీరుల చరిత్ర

### -దొడ్డి కొమరయ్య చిత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పెద్దపల్లి,జూన్ 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వీరగాథను ప్రజా భాగస్వామ్యంతో వెండితెరపై ఆవిష్కరించేందుకు ఒక అద్భుతమైన నూతన ఒరవడి మొదలైంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య చలనచిత్ర వాల్ పోస్టర్‌ను సినిమా నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారు డొంకెన రవీందర్ ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సాగిన భారీ ర్యాలీ పట్టణంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చింది. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చిత్ర యూనిట్,అక్కడి నుండి నందన గార్డెన్స్‌కు చేరుకుంది. ఈ చారిత్రాత్మక చిత్ర నిర్మాణంలో భాగస్వాములై,పెద్దపల్లి జిల్లా నుండి ముందుకు వచ్చిన 26 మంది సహనిర్మాతలను ఈ వేదికపై శాలువాలు,ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డొంకెన రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను ఇక్కడి ప్రజలే స్వయంగా నిర్మించేలా,వెయ్యి మంది ప్రజా సహనిర్మాతలతో దర్శకుడు ఎన్.సేనాపతి ఈ చిత్రాన్ని నిర్మించ తలపెట్టడం అత్యంత అభినందనీయమన్నారు. జిల్లా చైర్మన్ బత్తుల శంకర్ మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ వీరుల అసలైన త్యాగాలు,చరిత్రలు సమాజం ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దొడ్డి కొమరయ్య వంటి మహాయోధుడి కథను తెరకెక్కించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు దర్శకుడు ఎన్.సేనాపతి భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ ఘన కార్యక్రమంలో చిత్ర సహనిర్మాతలు పొట్యాల మల్లేశం,ఆరెల్లి మల్లేష్, కుమారస్వామి,నూనె రాజేశం,కటకం కమలాకర్ పటేల్,దుంప నరసయ్య,జనగామ రవి,రంగం దశరథం, దాసరి రామస్వామి,మొలుగు నరేష్, గాజుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

( వరంగల్/పర్వతగిరి) జూన్ 07, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానూ) 2009-10 విద్యాసంవత్సరం పదో తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. దాదాపు 16 ఏళ్ల తర్వాత సహచర విద్యార్థులంతా ఒకేచోటుకు చేరడంతో విద్యా ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఒకప్పుడు కలిసి చదువుకున్న స్నేహితులు ప్రస్తుత తమ ఉద్యోగాలు, కుటుంబాల గురించి ఒకరికొకరు పంచుకున్నారు. సమ్మేళనంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా సన్మానించారు. నాటి ఉపాధ్యాయులు విద్యార్థుల ఎదుగుదలను చూసి సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. తాము ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన పాఠశాల రుణం తీర్చుకుంటామని విద్యార్థులు ప్రకటించారు. రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి, ప్రస్తుత విద్యార్థుల అవసరాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 2009-10 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, నాటి ఉపాధ్యాయులు పాక రమేష్, రవిందర్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, శ్రీనివాస్, రవిందర్, రాధిక, శైలజ పాఠశాల సిబ్బంది గోపాల్ పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువ వెంబడి ఆక్రమిత బాట పునరుద్ధరణకు అధికారుల ఆదేశం.

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 07, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, నారాయణపురం గ్రామంలో ఎస్సారెస్పీ కాలువ వెంబడి ఉన్న బాటను ఆక్రమించి మట్టి తీశారని సామాజిక మాధ్యమాల్లో స్థానికులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ ఘటనపై అధికారులు స్పందించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు చెందిన జీపీఓ వెంకటయ్య, ఇరిగేషన్ శాఖ లస్కర్ బెజ్జం విజయ గ్రామానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ మూడు జంపా నాయక్, ఉప సర్పంచ్ ఉమా స్కైలాబ్ సమక్షంలో సంబంధిత రైతుతో మాట్లాడి బాట తొలగింపునకు గల కారణాలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు, రైతులు వినియోగిస్తున్న బాటను గతంలో ఉన్న విధంగానే యథావిధిగా పునరుద్ధరించాలని అధికారులు సూచించారు. దీనిపై స్పందించిన రైతు అధికారుల



సూచనలను అంగీకరిస్తూ, త్వరలోనే బాటను మునుపటి స్థితికి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తగిన చర్యలు తీసుకోవడం పట్ల గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.





## ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

గొల్లపల్లి జూన్ 07 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలోనీ స్థానికి సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న పోచమ్మ ఎదురు బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఒగ్గు డోలు, చప్పుళ్ళు బైండ్ల పూజారులు ,పోతరాజుల నృత్యాల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి కటారి చంద్రశేఖర్ రావు 5వేల రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, కిష్టం పేట రమేష్ రెడ్డి,మద్దూరి నవీన్ గ్రామ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన హోప్ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్

గొల్లపల్లి జూన్ 07 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు గ్రామానికి చెందిన మార్త లవన్ కుమార్ ఆధ్వర్యంలో



హోప్ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ద్వారా గ్రామంలోనీ 10 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా తమకు అండగా నిలిచిన హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏలేటి లింగారెడ్డి, ఎల్లలా రఘుపతి రెడ్డి, నేరేళ్ల తిరుపతి గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రాజు గౌడ్, పప్పుల తిరుపతి, రాంగోపాల్ రెడ్డి, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై పిడి యాక్ట్ నునమోదు చేయాలి.

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 07, ప్రజాకలం ప్రతినిధి.

మండల కేంద్రంలో ఆదివారం రోజున పర్వతగిరి మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఈ



సమయంలో వివిధ రకాల కంపెనీల పేర్లతో గ్రామాలలో మండలం కేంద్రాలలో రైతులకు విత్తనాల అందజేస్తామని చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టే ప్రమాదం పొంచి ఉందని, దీనిని గుర్తించి ముందుగానే విత్తనాలు అమ్మే షాపులపై నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలు, అమ్మకాలను అరికట్టాలని కోరారు. గతంలో పర్వతగిరి మండలంలో కొన్ని గ్రామాలలో నకిలీ విత్తనాలతో కొంతమంది రైతులు నష్టపోయారు, కావున ముందస్తుగా విత్తనాల తయారీలో బడా కార్పోరేట్ సంస్థలు ప్రజాస్వామ్యంగా సంస్థలు అధిపత్యం చెలాయిస్తున్నాయని రైతులకు విత్తనాలు వాతావరణ అనుకూలంగా లేనటువంటి విత్తనాలు అంటగట్టి లాభాలు పొందుతున్నాయని, ప్రభుత్వం ఇటువంటి సంస్థలపై నిఘపెట్టి రైతులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. పెరుగుతున్న ఎరువులు డి ఏ పి రకరకాల క్రిమిసంహారక మందులు ధరలు ఇప్పటికే 50% దాకా పెరిగాయని వెంటనే అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. యూరియా, సకాలంలో అందాలని కేసీఆర్ ప్రభుత్వంలో యూరియా అందుబాటులో ఉండేది ఇప్పుడు ఉన్న ప్రభుత్వం వచ్చాక యూరియా కొరత ఏర్పడడంతో రైతుల తీవ్రత ఆందోళన చెందారు. గతంలో దృష్టిలో పెట్టుకొని ముందస్తు యూరియా కొరత లేకుండా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# విద్యార్థిని మృతిపై విచారణ కమిటీ నియమించిన జిల్లా కలెక్టర్



గద్వాల ప్రతినిధి జూన్ 7 (ప్రజా కలం న్యూస్)


గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం మృతి చెందిన విద్యార్థిని ఘటనపై స్వతంత్ర విచారణ కమిటీని నియమించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఇందు (17) కడుపునొప్పితో బాధపడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులు శుక్రవారం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి అపెండిసైటిస్ గా పేర్కొంటూ శనివారం ఆపరేషన్ చేసేందుకు గదిలోకి తీసుకెళ్లగా డాక్టర్ల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని ఆరోపిస్తూ ఇందు కుటుంబ సభ్యులు ఆందోళనలు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నిజా నిజాలు తెలుసుకునేందుకు కలెక్టర్ ఆరుగురు సభ్యులతో కూడిన స్వతంత్ర విచారణ కమిటీని నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మృతురాలికి సంబంధించిన కేసు షీట్, ట్రీట్మెంట్ నోట్స్, లేబోరేటరీ రిపోర్ట్స్, తదితర పరిశీలించి సమగ్రంగా విచారణ చేయాల్సిందిగా కలెక్టర్ సభ్యులను ఆదేశించారు. ఆసుపత్రి పర్యవేక్షకులు, సంబంధిత వైద్యాధికారులు విచారణకు పూర్తి సహకారం కమిటీ సభ్యులకు అందించాలన్నారు. కమిటీ సభ్యులకు సహకరించకుంటే సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిటీ విచారణ అనంతరం వచ్చిన నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# కేశవరంలో అక్రమంగా మట్టి తవ్వకాలు... పట్టించుకోని అధికారులు

గద్వాల ప్రతినిధి జూన్ 7 (ప్రజా కలం న్యూస్) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కేశవరం గ్రామ పరిధిలోని గుట్టపై మట్టి మాఫియా కన్ను పడింది. నిబంధనలను తుంగలో తొక్కుతూ, రాత్రింబవళ్లు తేడా లేకుండా భారీ జేసీబీలు, పొక్లెయిన్లతో గుట్టలను తవ్వేస్తూ మట్టిని గుల్ల చేస్తున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఈ అక్రమ తవ్వకాల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

**ప్రకృతి సంపద ధ్వంసం.. ప్రభుత్వ ఖజానాకు గండి**

స్థానిక కేశవరం గ్రామంలోని ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర గుట్టల నుంచి ప్రతిరోజూ వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లలో మట్టిని ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. వాస్తవానికి మైనింగ్ నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకపోయినా, కొందరు స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధుల, దళారుల అండదండలతో ఈ వ్యాపారం సాగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తవ్వకాల వల్ల గుట్టల ఉనికి ప్రశ్నార్థకంగా



మారడమే కాకుండా, పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది. ఒకవైపు ప్రకృతి సంపద దోపిడీకి గురవుతుంటే, మరోవైపు ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయల రాయల్టీ సీనరేజ్ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. గ్రామస్థుల ఆవేదన.

**ధూళి కాలుష్యంతో ఇబ్బందులు**

నిత్యం వందలాది భారీ టిప్పర్లు గ్రామ రహదారుల గుండా అతివేగంగా నడవడం వల్ల రహదారులు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. లారీల నుంచి రేగుతున్న ధూళి, కాలుష్యం కారణంగా కేశవరం గ్రామ ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. వేగంగా వెళ్లే వాహనాల వల్ల ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు**

కళ్లెదుటే ఇంత పెద్ద ఎత్తున గుట్టలపై అక్రమ తవ్వకాలు సాగుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే మట్టి మాఫియా మరింతగా రెచ్చిపోతోందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# గద్వాల జిల్లా ఆసుపత్రి ఎదుట ఉద్రిక్తత, పోలీసుల బలవంతపు అరెస్టులు


గద్వాల ప్రతినిధి జూన్ 7 (ప్రజా కలం న్యూస్)

వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇందు ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ ఆదివారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న రోడ్డుపై కుటుంబ సభ్యులు రోడ్డుపైనే పడి విలపిస్తూ రోదించడం అక్కడ ఉన్న వారందరినీ కంటతడి పెట్టించింది. మా బిడ్డ ప్రాణాలు పోయాయి..మాకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు" అంటూ మృతురాలి తల్లిదండ్రులు రోదించారు. దీంతో పోలీసులు రంగంలోకి ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, వారు వినకపోవడంతో పోలీసులు ధర్నా చేస్తున్న వారిని బలవంతంగా రోడ్డుపై నుంచి ఈడ్చుకెళ్లి వాహనాల్లోకి ఎక్కించారు. ఈ క్రమంలో పోలీసులకు, మృతురాలి బంధువులకు మధ్య తీవ్ర తోపులాట జరిగి ఆసుపత్రి పరిసర ప్రాంతాలు రణరంగంగా మారాయి.



# కడుపునొప్పి అని వస్తే కాటికి పంపారు

గద్వాల ప్రతినిధి జూన్ 7 (ప్రజా కలం న్యూస్)



కడుపు నొప్పి అని వస్తే తమ కుమార్తెను కాటికి పంపారంటూ మృతురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఉన్న రోడ్డు ముందు ధర్నా చేపట్టారు. ఎర్రవల్లికి చెందిన విద్యార్థిని ఇందు(19)శుక్రవారం సాయంత్రం కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారని, వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇందు మృతి చెందిందని ఆరోపిస్తూ ధర్నా చేపట్టారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.



# షాద్‌నగర్ -- కొత్తూరు పాత హైవే పై స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.. మాజీ వైస్ జడ్పీటీసి ఈట గణేష్



నందిగామ జూన్ 07 ( ప్రజా కలం ):ప్రతినిధి

షాద్‌నగర్ నుంచి కొత్తూరు వరకు ఉన్న ప్రధాన రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇట గణేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రహదారిపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రజల ప్రాణ రక్షణ కోసం ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు అమర్చాలని సంబంధిత అధికారులు, జాతీయ రహదారి శాఖ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా రహదారిపై భద్రతా చర్యలు పెంచి ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యాసంస్థలు విజ్ఞాన నిలయాలా? వ్యాపార కేంద్రాలా?

## ప్రైవేట్ స్కూళ్ల దందాపై అధికారుల నిర్లక్ష్యం

## : 'సివైఎస్ఎస్' నేత శీతల్కర్ అరవింద్ ధ్వజం



నిర్మల్, జూన్ 6 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

నిర్మల్ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల దందా మితిమీరిపోతోందని చాత్ర యువ సంఘర్షణ సమితి (ఛూా) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని 19 మండలాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒకప్పుడు విద్యను సేవగా భావిస్తే, నేడు కొందరు పూర్తిస్థాయి వ్యాపారంగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను, పిల్లల భవిష్యత్తుపై ఉన్న ఆందోళనలను ఆసరాగా చేసుకుని భారీగా ఫీజులు గుంజుతున్నారని ఆరోపించారు.

-'తోక' పేర్లతో సరికొత్త మార్కెటింగ్ వ్యూహం

జిల్లాలోని దాదాపు ప్రతి మండలంలోనూ "ఐఐటి ఫౌండేషన్", "జేఈఈ మెయిన్స్", "నీట్", "ఒలింపియాడ్ అకాడమీ", "టెక్నో/కాన్సెప్ట్ స్కూల్", "ఇంటర్నేషనల్/గ్లోబల్ స్కూల్" వంటి ఆకర్షణీయమైన తోక పేర్లతో బోర్డులు వెలిశాయని అరవింద్ పేర్కొన్నారు. ఈ పేర్లు చూసి తమ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదుగుతారనే నమ్మకంతో మధ్యతరగతి కుటుంబాలు అప్పులు చేసైనా ఫీజులు చెల్లిస్తున్నాయన్నారు. అయితే, ఈ పేర్ల వెనుక నాణ్యమైన విద్య ఉందా? లేక కేవలం అడ్మిషన్ల కోసమే వాడుతున్నారా? అనే దానికి స్పష్టత లేదన్నారు.

**ప్రభుత్వ గుర్తింపు ప్రమాణాలు ఇవేనా?**

సాధారణంగా ఒక హైస్కూల్‌కు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు భవనం, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలం, అర్హత గల ఉపాధ్యాయులు, భద్రతా ప్రమాణాల ప్రాతిపదికన ఉంటుంది. కానీ, ఈ ఐఐటి, నీట్, ఒలింపియాడ్ వంటి పేర్లు జోడించుకోవడానికి ప్రత్యేక అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం ప్రత్యేక క్లాసులు, సాయంత్రం కోచింగ్, వీకెండ్ టెస్టుల పేరిట విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నారని మండిపడ్డారు.

**చిన్నారుల బాల్యం దూరం.. మానసిక ఒత్తిడి!**

ఉన్నత తరగతుల్లో ప్రారంభం కావాల్సిన పోటీ పరీక్షల శిక్షణను, ఇప్పుడు ప్రాథమిక స్థాయి నుంచే రుద్దుతుండటంపై విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చిన్న పిల్లలకే గంటల తరబడి క్లాసులు, ప్రతిరోజూ పరీక్షలు, హోంవర్క్ ఒత్తిడి, ర్యాంకుల వేట, సెలవు రోజుల్లోనూ కోచింగ్ ఇవ్వడం వల్ల వారిలో సృజనాత్మకత చచ్చిపోతోందన్నారు. ఆటపాటలు లేకుండా కేవలం మార్కులే పరమావధిగా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**'ఇంటర్నేషనల్' బోర్డుల వెనుక అసలు నిజమెంత?**

జిల్లాలో ఇప్పుడు "ఇంటర్నేషనల్ స్కూల్" అనే పదం ఒక పెద్ద బ్రాండ్‌గా మారిందని, ఏ అర్హతలూ లేని పాఠశాలలు కూడా ఈ పేరుతో బోర్డులు తగిలించుకుని సాధారణ పాఠశాలల కంటే రెండు మూడు రెట్లు ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అసలు ఈ స్కూళ్లు ఏ బోర్డుకు అనుబంధంగా ఉన్నాయి? అంతర్జాతీయ స్థాయి సిలబస్ బోధిస్తున్నాయా? లేదా? అనే విషయాలపై తనిఖీలు చేపట్టాలన్నారు.

**ఫీజుల మోత.. మధ్యతరగతి విలవిల**

అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజులతో పాటు ట్రాన్స్‌పోర్ట్, యూనిఫాం, పుస్తకాలు, డిజిటల్ క్లాసులు, స్పెషల్ కోచింగ్ పేరిట ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపాయన్నారు. కొన్ని పాఠశాలలు తాము సూచించిన నిర్దిష్ట దుకాణాల్లోనే పుస్తకాలు, యూనిఫాంలు కొనాలని ఒత్తిడి తెస్తూ కమిషన్ల దందా చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

**విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారు?**

జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని శీతల్కర్ అరవింద్ ప్రశ్నించారు. తప్పుడు ప్రకటనలు ఇస్తున్న విద్యాసంస్థలపై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదన్నారు. ప్రతి ఏటా తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.

**ప్రజలు మరియు 'సివైఎస్ఎస్' డిమాండ్లు:**

-జిల్లాలోని 19 మండలాల్లో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే ప్రత్యేక విచారణ జరపాలి.

-"ఐఐటి, జేఈఈ, ఇంటర్నేషనల్" వంటి పేర్ల వినియోగంపై స్పష్టమైన నిబంధనలు తీసుకురావాలి.

-అనుమతులు లేని, మౌలిక వసతులు లేని స్కూళ్లను వెంటనే మూసివేయాలి.

-ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి.

-ప్రతి పాఠశాల యొక్క గుర్తింపు వివరాలను స్కూల్ నోటీస్ బోర్డులపై బహిరంగంగా ఉంచాలి.

-తల్లిదండ్రుల ఫిర్యాదుల కొరకు జిల్లా స్థాయిలో ప్రత్యేక హెల్ప్‌లైన్ మరియు తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలి.

**ముగింపు:**

విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు అని, దాన్ని వ్యాపారంగా మార్చి అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, అధికారులు మౌనంగా ఉండకూడదని అరవింద్ హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, పారదర్శక విచారణ జరిపి దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జూన్2న 2 లక్షల మందికి చేయూత పెన్షన్స్ మంజూరు చేస్తామనే హామీ ఏమైంది

## అబద్దాలతో పెన్షన్దారులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## పెన్షన్స్ పంపిణి కోసం తేదీని ప్రకటించకుంటే ఉద్యమం చేస్తాం- NPRD జిల్లా అధ్యక్షుడు పసివుద్దిన్

నిర్మల్, జూన్ 7(ప్రజా కలం. జిల్లా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో 2 లక్షల మందికి చేయూత పెన్షన్స్ మంజూరు చేస్తామని, జూన్ 2న కొత్తగా 2 లక్షల మందికి పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించి, జూన్ 2 న ఎందుకు పెన్షన్స్ మంజూరు చేయలేదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (NPRD) ప్రశ్నించారు.

ఈ సందర్భంగా పసివుద్దిన్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ నెలలో జరిగిన ప్రజాపాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న 11రకాల చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూ చేసుకున్నారని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అధికారంలోకి వచ్చి 30 నెలలు అవుతుంది. దరఖాస్తులు చేసిన లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరుగుతున్న స్పందించడం లేదు. 2026 ఫిబ్రవరి నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కొత్తగా 2 లక్షల మందికి చేయూత పెన్షన్స్ జూన్ 2 నాడు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన వలన లక్షలాది మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు మీ సేవా కార్యాలయల నుండి సర్టిఫికెట్స్ తీసుకుని దరఖాస్తూ చేసుకున్నారు.

కానీ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నాడు అమలు చేస్తామని చెప్పిన కొత్త పెన్షన్స్ ఎందుకు మంజూరు చేయలేదు. ముఖ్యమంత్రి, మంత్రులు జిల్లాలో అనేక మీటింగ్లలో జూన్ 2న 2 లక్షల మందికి పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రగల్బాలు పలికి చేతులు ఎత్తివేయడం ఎంత వరకు సమంజసం. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తూ పరిపాలన చేయాలనుకోవడం సిగ్గుచేటు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం చర్యలు తీసుకోవాలని లేని యెడల ఉద్యమం తప్పధు. రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త పెన్షన్స్ పంపిణి కోసం వెంటనే తేదీని ప్రకటించాలని డిమాండ్ చేస్తుంది. లేని యెడల జిల్లాలో మంత్రుల పర్యటనలను అడ్డుకోవాలని చేయూత లబ్ధిదారులకు పిలుపునిచ్చారు.



# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

గద్వాల ప్రతినిధి జూన్ 7 (ప్రజా కలం న్యూస్)
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని వేద నగర్‌లో దయానంద విద్యా సమితి డీ.వీ.ఎం అల్యూమిని సొసైటీ ఆధ్వర్యంలో, కర్నూలుకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. సరయు రెడ్డి (ఎంబీబీఎస్, ఎండీ, కన్సల్టెంట్ జనరల్ మెడిసిన్), డాక్టర్ కె. సింధూర (పీడియాట్రీషియన్), డాక్టర్ ఎస్. శశికిరణ్ (ఈఎన్‌టీ స్పెషలిస్ట్), డాక్టర్ కె. వినోద్ ఆచారి (ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్) పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరంలో రోగులకు ఈసీజీ, షుగర్ పరీక్షలు, టూ–డీ ఎకోతో పాటు ఇతర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించి, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా దయానంద విద్యా మందిర్ కరస్పాండెంట్ పుట్ట శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి, హరిచరణ్, సత్యకుమార్, వరలక్ష్మి, అనిత, మహేశ్వరి, సుజాత, తారాబాయి తదితరులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల రామకృష్ణకు ఘనంగా జన్మదిన వేడుక ముఖ్య అతిథిగా మాట్లాడుతూ డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్.

ఖమ్మం, జూన్ 07( ప్రజా కలం న్యూస్ )
ఖమ్మం నగరం జడ్పీ సర్కిల్ 40వ డివిజన్ టీఎంహెచ్పీ నగర కమిటీ ఆధ్వర్యంలో టీఎంహెచ్పీ నగర అధ్యక్షుడు కుక్కల రామకృష్ణ ఆర్కే --- దళితరత్న



అవార్డు గ్రహీత వారి నివాసంలో ఘనమైన జన్మదిన వేడుక నిర్వహించబడింది. నగర ప్రధాన కార్యదర్శి పగిడి ముక్కుల విజయ్ కుమార్ కార్యనిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. డాక్టర్ కొరిపల్లి మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసే యువ నాయకుడు కుక్కల రామకృష్ణను సంస్థగా అభినందిస్తూ, ఆయనకు భవిష్యత్తులో ఎన్నో సంతోషకర జన్మదినాలు వచ్చి కుటుంబం సుఖశాంతితో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాలువా, కప్పి స్వీట్లు సేవించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో బహుజన సంఘాలు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ బద్రు నాయక్, రైల్వే ఉద్యోగి దుబాసి శ్రీను, టీఎంహెచ్పీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు కాంపాటి ఉపేంద్ర, పాగా యోనా, మేకలరవి, చాట్ల రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత బాలల వైద్య శిబిరానికి విశేష స్పందన: వంద మందికి పైగా చిన్నారులకు చికిత్స?

తానూర్, జూన్ 7(ప్రజా కలం): లోకేశ్వరం మండలం మన్మద్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత బాలల వైద్య శిబిరానికి గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది. భైంసా ఆరుష్ పిల్లల హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ బందెల ఆధ్వర్యంలో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది. ఇందులో దాదాపు 100 మందికి పైగా చిన్నారులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని వైద్య బృందానికి సహకరించారు.








# అంగన్వాడీలలో నాణ్యమైన పోషకాహారం అందించాలి.

## జిల్లా ఆహార భద్రత అధికారి సునీత.

నిర్మల్ జూన్07 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
అంగన్వాడీలలో నాణ్యమైన పోషకాహారం అందించాలి. జిల్లా ఆహార భద్రత అధికారి సునీత అన్నారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక", ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదివారం అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఆహార భద్రతాధికారి సునీత మాట్లాడుతూ, సమాజంలో చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆహార నాణ్యత, భద్రతా ప్రమాణాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా చేసే ఆహార పదార్థాల నిల్వ, వంట తయారీ విధానాలలో పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను సాధించడంలో భాగంగా, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన ఆహార నియమాలు అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతామని ఆమె భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, అంగన్వాడి టీచర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి

## అనామలీస్ ల సవరణకు బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి

## రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో, ఖమ్మం నగరంలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



ఖమ్మం, జూన్ 07( ప్రజా కలం న్యూస్ )
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్) మ్యాపింగ్ లో అనామలీస్ ల సవరణకు బీఎల్వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రఘునాథ పాలెం మండలంలోని కోటపాడు గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ ఖమ్మం నగరంలో రెండవ డివిజన్ పాండురంగాపురంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లు, వారి వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 10లోగా ఓటరు జాబితా అనామలీస్ లను పూర్తిగా పరిష్కరించాలని, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగహన కల్పిస్తూ సరైన వారి తండ్రి, తల్లి, నాన్నమ్మ, తాతయ్య ఓటర్ల కార్డులతో మ్యాపింగ్ చేయాలని సూచించారు.

అనామలీస్ ల సవరణకు బీఎల్ఓలు ఇంటింటి పరిశీలన తప్పనిసరి చేయాలని, సూపర్వైజర్, అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 25 నుంచి జులై 24 వరకు నిర్వహిస్తామని, డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## లెనిన్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలను చర్చించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారు చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, జూన్ 07,(ప్రజా కలం)
ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి అన్నారు.బాలాపూర్ మండలం లెనిన్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయం నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై చర్చించుటకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి అన్నగారు బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన బాలాపూర్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారం కొరకు రవీంద్ర చారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.బాలాపూర్ మండల సమస్యల గురించి గత 10 15 సంవత్సరాల కాలంలో వేసిన డ్రైనేజ్ పైపులు చిన్నవి రోజువారి వాటర్ సరిపోక డ్రైనేజీలు ఉప్పొంగే పరిస్థితి ఏర్పడిందని అలాంటి సమస్యలను తొందరగా పరిష్కరించాలని వాటితో పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు 2500 ఇస్తామని ఆసరా పింఛన్ ఇస్తామని దివ్యాంగులకు వికలాంగులకు పింఛను పెంచుతామని చెప్పి ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని అలాగే ఒంటరి మహిళలకు జీవనోపాధి కల్పిస్తామని రెండున్నర




సంవత్సరాలైనా వారు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్ పార్టీ ఏదైతే వాగ్దానాలు చేసిందో ఆ వాగ్దానాలు అమలు చేయాలని సిపిఐ పార్టీ ద్వారా హైదరాబాదులో 80,000 గుడిసెలు వేయించిన ఘనత ఒక సిపిఐ పార్టీకే ఉందని ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల గురించి మహేశ్వరం మండల్ కాంగ్రెస్ ఇన్చార్జి కె ఎల్ ఆర్ కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని పేదవాని గురించి ఆలోచించే పార్టీ ఏదైనా ఉన్నది అనుకుంటే ఒక ఎర్ర జెండా సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పార్టీ పేదల గురించి ఇల్లు లేని వారి గురించి పోరాడుతుందని రవీంద్ర చారి అన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల.

పాలేరు జూన్ 07( ప్రజా కలం న్యూస్ )
కూసుమంచి మండలం పరిధిలోని ఆదివారం జీళ్ళచెరువు గ్రామానికి




చెందిన ముద్రబోయిన వెంకటేశ్వర్లు–వెంకటలక్ష్మి ల కుమార్తె ఈక్షిత కు పట్టు వస్త్రాల అలంకరణ వేడుక కుమారుడు వినయ్ కుమార్ కు పంచ కట్టు వేడుక జరిగినది ఇట్టి వేడుకకు పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, మాజీ డిసిసిబి డైరెక్టర్, సర్పంచులు, ఎంపిటిసిలు, జిల్లా పార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 న ఫ్యూచర్ సిటీలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి

## మాజీ జడ్పీటీసీ సభ్యులు బొక్క జంగారెడ్డి ,టిపీసీసీ మెంబర్ దేపా భాస్కర్

మహేశ్వరం, జూన్ 07, (ప్రజా కలం)
ఈ నెల 10 న ఫ్యూచర్ సిటీలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు



బొక్క జంగారెడ్డి టిపీసీసీ మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రం లో టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హల్ లో ఈ నెల 10 న ఫ్యూచర్ సిటీలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బహిరంగ సభను విజయ వంతం చెయ్యాలని కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. కందుకూరు మండలన్ని నాలుగు క్లస్టర్ లు గా విభాజించి ఇంచార్జి లను ప్రకటించడం జరిగింది.కందుకూరు మండలం లో అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేయిల మంది ప్రజలు తరలి వస్తారని ఆశభావం వ్యక్తం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు బొక్క జంగారెడ్డి,టిపీసీసీ మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ లు సరికొండ మల్లేష్, సతినేని వెంకట్రామ్ రెడ్డి సర్పంచ్ లు సరికొండ పాండు,పల్స మహేష్ గౌడ్, యుగంధర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పల్స కృష్ణ గౌడ్, సతీష్ రెడ్డి, మల్లెపల్లి బాలరాజ్,వన్కడవత్. భాస్కర్, నాయక్,బైరు కొండల్ రెడ్డి,కృష్ణ ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రాంచంద్ర రెడ్డి, అందుగుల సత్యనారాయణ, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్, నర్సింహా చారి, బొక్క భుపాల్ రెడ్డి, అధ్యక్షులు గాదె కుమార్ గంగుల ప్రభాకర్ రెడ్డి, అండెకర్ సురేందర్,యుగంధర్ గౌడ్, కాకి నర్సింహా, చిర్ర సాయిలు,శేఖర్ రెడ్డి, అనేగోని పాండు గౌడ్,సూరసాని రాంరెడ్డి,మొహమ్మద్ సులేమాన్,రాకేష్ గౌడ్, ఎగ్గిడి జగదీశ్,కత్తుల వెంకటేష్, చేగురి మల్లేష్, అమరేందర్ రెడ్డి,వరికుప్పల బాబు,డిల్లి కృష్ణ, మదన్ పాల్ రెడ్డి, పాండురంగారెడ్డి ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఐనవోలు శ్రీకాంత్ రెడ్డి,ఫకీర్ కృష్ణ, మొహమ్మద్ రహీమ్, మంచాల భాస్కర్ కాల్వ శ్రీనివాస్, సూరసాని ప్రతాప్ రెడ్డి, జపాల బాలరామ్,ఐల రజినీకాంత్ గౌడ్, అన్ని గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కృషి డిఫెన్స్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

## సమస్యల పరిష్కారానికి హామీ..

పటాన్ చేరు జూన్ 7 (ప్రజా కలం) ప్రతినిధి
పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం మాజీ ప్రజా ప్రతినిధులు, బల్దియా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వర్షాకాలంలో వర్షపు నీరు బయటకి వెళ్లకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. అతి త్వరలో వర్షపు నీరు తరలించేందుకు ప్రత్యేక డ్రైన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణికి ఆదేశించారు. హైమాస్ట్ లైట్లు, బిటి రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోరిక మేరకు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల ప్రార్థన మందిరాల నిర్మాణం కోసం వివాదాలు లేకుండా కాలనీలోనే స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో గల ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, శ్రీరాములు, బలవంత్, వెంకటేష్, కాలనీ అధ్యక్షులు అమరేందర్, మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఇస్నాపూర్ పెద్దమ్మ గుడి వద్ద షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నీలం..

## -సొంత నిధులతో ముందుకు వచ్చిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు.. పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..

పటాన్ చేరు జూన్ 7 (ప్రజా కలం) ప్రతినిధి


పటాన్ చేరు ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి ఇస్నాపూర్ లోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణ పనులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శంకుస్థాపన చేశారు.

ఆలయానికి వచ్చే భక్తులు ఎండకు, వానకు పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయాన్ని నీలం మధు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచి చూడకుండా, భక్తుల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా తన సొంత నిధులతోనే ఈ షెడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ఉదారంగా ముందుకు వచ్చారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో కౌన్సెలర్ మల్లేశ్వరి కుమారుడు మణికంఠ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు, అమ్మవారికి ప్రత్యేక



అర్చనలు చేశారు. అనంతరం షెడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేసి నిర్మాణ వ్యయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్నాపూర్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి ప్రతి వారం నియోజకవర్గ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వస్తుంటారని, ముఖ్యంగా పండుగలు, జాతరల సమయంలో సరైన నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆధ్యాత్మిక భావన సమాజంలో శాంతిని పెంపొందిస్తుందని, అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించాలనే సంకల్పంతో ఈ నిర్మాణాన్ని తలపెట్టినట్లు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజాసేవలోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.

భక్తుల ఇబ్బందులను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా సొంత ఖర్చులతో నీడను కల్పించేందుకు ముందుకు రావడంపై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నీలం మధును శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి మణికంఠ, కౌన్సిలర్స్ మన్నే రాఘవేంద్ర, వెంకటేష్ నాయక్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శంకర్, సంజీవ, ఆంజనేయులు, కృష్ణ, రాజు, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కల్కి భగవాన్ కృపా కటాక్షం ప్రజలందరిపై ఉండాలి.

## - కల్కి భగవాన్ కల్యాణోత్సవం లో పాల్గొన్న జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 7 (ప్రజా కలం):

సంగారెడ్డి పట్టణం లో పిఎస్ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆధ్వర్యం లో కల్కి భగవాన్ మూర్తులకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహ మూర్తులకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కల్కి భగవాన్ కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని , ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాక్షించారు. ప్రతీ ఏటా క్రమం తప్పకుండా కల్యాణం నిర్వహిస్తున్న కల్కి భగవాన్ భక్త బృందాన్ని ఆయన అభినందించారు.

కల్కి భగవాన్ ఆలయ కోసం స్థలాన్ని సేకరించామని , ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణం కోసం తన పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా కల్కి భక్త బృందానికి జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కల్కి భక్త బృంద సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోసం ఇంట్లో చేరడం,అందినకాడికి దోచుకోవడం,

# నేపాల్ గ్యాంగ్ తీరేవేరు

## జవహర్ నగర్ చోరీ కేసును ఛేదించిన మల్కాజిగిరి పోలీసులు

## నలుగురు నిందితుల అరెస్ట్ బంగారం, వెండి స్వాధీనం- సీపీ సుమతి





కంటోన్మెంట్ : జూన్ 7 ప్రజాకలం ప్రతినిధి

నెల రోజుల క్రితం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపిన వయోవృద్ధుల ఇల్లే లక్ష్యంగా జరిగిన భారీ చోరీ కేసును మల్కాజిగిరి పోలీసులు ఛేదించారు.అంత రాష్ట్ర నేపాల్ ముఠాకు చెందిన ప్రధాన నిందితులు మీనా, రాజేష్‌లతో పాటు మరో నలుగురిని అరెస్ట్ చేసినట్లు మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు.వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు.మల్కాజిగిరి డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుమతి కేసు వివరాలను వెల్లడించారు.

నమ్మించి.. నట్టేట ముంచి..

పోలీసుల కథనం ప్రకారం.. నేపాల్ దేశానికి చెందిన మీనా, రాజేష్ ముఠా నగరంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యంగా వృద్ధులు ఒంటరిగా ఉండే ఇళ్లను టార్గెట్ చేసి, పథకం ప్రకారం ఆయా ఇళ్లలో నమ్మకంగా పని మనుషులు గా చేరుతారని తెలిపారు. జవహర్ నగర్‌లో ఓ వృద్ధ దంపతుల ఇంట్లో చేరి, నెల రోజుల క్రితం వారికి ఆహారంలో మత్తుమందు ఇచ్చి ఇంట్లోని బంగారం, వెండి వస్తువులతో పరారయ్యారని తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన జవహర్ నగర్ పోలీసులు, క్రైమ్ టీమ్స్ రంగంలోకి దిగి సాంకేతిక ఆధారాల సహాయంతో దేశాసరిహద్దు దాటే సమయం లో అదుపులోకి తీసుకున్నా మని తెలిపారు.

హత్యలకూ వెనుకాడరు: సీపీ సుమతి

ఈ కేసులో ప్రధాన నిందితురాలు మీనాకు ఇదో వెన్నతో పెట్టిన విద్య అని సీపీ సుమతి తెలిపారు. “ఇళ్లలో పనిమనుషులుగా చేరడం, యజమానుల అలవాట్లను గమనించడం ఈమె శైలి, ఆపై దోపిడీ కోసం అవసరమైతే యజమానులను హత్య చేసేందుకు కూడా వెనుకాడరని వెల్లడించారు. ఆహారంలో భారీగా మత్తుమందు ఇచ్చి నిర్బంధించి చోరీలకు పాల్పడటం ఈ ముఠా ప్రత్యేక తన్నారు. గతంలో మోయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక చోరీ కేసులో మీనా ప్రధాన నిందితురాలిగా ఉంది” అని సీపీ వివరించారు.

పనిమనుషుల వివరాలు సేకరించాలి.

నగర ప్రజలు తమ ఇళ్లలో నేపాల్ లేదా ఇతర ప్రాంతాల వారిని పనిమనుషులుగా పెట్టుకునేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సుమతి సూచించారు. వారి ఆధార్ కార్డులు, పూర్తి వివరాలు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేవైసీ (ఖ్జ) వెరిఫికేషన్ చేయించిన తర్వాతే పనిలో పెట్టుకోవాలని సూచింరు.

టీజీ పోలీస్ అప్రమత్తత..సురక్ష రిజిస్ట్రేషన్ తప్పనిసరి

తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశామని, 'సేఫ్ మెట్రో' దిశగా అడుగులు వేస్తున్నామని సీపీ సుమతి స్పష్టం చేశారు. నేరస్థులు ఎంతటి వారైనా టీజీ పోలీస్ నిఘా నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.నగర ప్రజలు తమ ఇళ్లలో పనిమనుషులను పెట్టుకునేటప్పుడు తప్పనిసరిగా 'మీ సురక్ష' యాప్ లేదా పోర్టల్‌లో వివరాలు నమోదు చేయించాలని కోరారు. ఇప్పటికే నగరంలో 39,464 మంది పనిమనుషుల వివరాలను ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కేసును 72 గంటల్లోనే ఛేదించిన డీసీపీ,ఎస్ఓటీ జవహర్ నగర్ ఇన్‌స్పెక్టర్,క్రైమ్ సిబ్బందిని సీపీ అభినందించారు.


# భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం

## పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి

పటాన్ చేరు జూన్ 7 (ప్రజా కలం) ప్రతిని

రామచంద్రాపురం డివిజన్ పరిధిలో కాకతీయ నగర్ లో నిర్వహించిన శ్రీ భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు పొందుతూ నియోజకవర్గ ప్రజల



సుఖసంతోషాలు, అభివృద్ధి కోసం ప్రార్థించారు ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ మాజీ వార్డు మెంబర్ రాజేష్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ పరమేష్ యాదవ్ చిన్న అప్పల భాస్కర్ శ్రీకాంత్ రెడ్డి మరియు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ వినూత్న కార్యక్రమం, కలిసి ఉంటే కలదు సుఖం

## కౌన్సిలింగ్ తో మనస్పర్థలకు చెక్, సంసారం లో ఒక్కటిగా ముందుకు

కంటోన్మెంట్: జూన్ 7 ప్రజాకలం ప్రతినిధి

కుటుంబ వ్యవస్థ బాగుంటేనే సమాజం బాగుంటుందని నమ్మి.. దంపతుల మధ్య వచ్చే మనస్పర్థలను తొలగించి, విడిపోయే స్థితిలో ఉన్న ఎన్నో కుటుంబాలను తిరిగి కలిపేందుకు తెలంగాణ పోలీస్ శాఖ సరికొత్త ముందడుగు వేసింది. రాష్ట్రంలో ప్రజా పాలన 100 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కలిసి ఉంటే కలదు సుఖం' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమానికి డీజీపీ సీవీ ఆనంద్, సీడీఐ చీఫ్ చారు సిన్హా, మల్కాజిగిరి డీసీపీ సుమతితో పాటు రోషిణి, మై ఛాయిస్ వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి శ్రీదేవి తదితరులు హాజరయ్యారు. పూర్వ కాలంలో మహిళల పరిస్థితి వేరుగా ఉండేదని, భర్త ఏం చేసినా భరించే పరిస్థితులు ఉండేవని, కానీ నేడు కాలం మారిందని ఈ సందర్భంగా అధికారులు గుర్తుచేశారు. మహిళలు ఉన్నత విద్యను అభ్యసిస్తూ, ఉద్యోగాలు చేస్తూ స్వయం సమృద్ధి సాధిస్తున్నారని.. మారుతున్న ఈ కాలానికి అనుగుణంగా పురుషుల ఆలోచనా విధానంలో కూడా మార్పు రావాలని వారు స్పష్టం చేశారు. కేవలం ఎనిమిది సంవత్సరాల క్రితం భారత ప్రభుత్వం నిర్భయ, పోక్సో వంటి కఠిన చట్టాలతో పాటు సేఫ్ సిటీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో అరవై శాతం కేంద్రం, నలభై శాతం రాష్ట్ర నిధులతో 130 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ టీవీలు, భరోసా సెంటర్స్, షీ టాయిలెట్స్, మొబైల్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఇలాంటి భరోసా కేంద్రాలు, షీ టీమ్స్ ఏర్పాటు చేయడంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. హైదరాబాద్‌తో పాటు మల్కాజిగిరి పరిధిలో ప్రస్తుతం 27 కౌన్సెలింగ్ సెంటర్లు విస్తరించి ఉన్నాయి.

సాధారణంగా దంపతుల మధ్య సమస్యలు వస్తే భయపడాల్సిన అవసరం లేదని, కుటుంబ సమస్య అనేది క్రిమినల్ చర్య కాదని అధికారులు భరోసా కల్పించారు. ప్రతి ఉమెన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు లేదా నాలుగు కేంద్రాల ద్వారా మూడు దశల్లో ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ సాగుతుంది. ఇందులో పోలీసులతో పాటు ఎన్జీవోలు, న్యాయశాఖ, వైద్యులు సంయుక్తంగా జాయింట్ యాక్షన్ టీమ్‌గా పనిచేస్తారు. బాధితుల పక్షాన ఉంటూ సుమారు 45 రోజుల పాటు ఇచ్చే ఈ కౌన్సెలింగ్ ద్వారా ఇప్పటివరకు ఎన్నో లీగల్ సమస్యలు సులువుగా పరిష్కారమయ్యాయి. మల్కాజిగిరి పరిధిలోనే 9,700 పైగా కేసుల్లో 32 వేలకు పైగా కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించారు. మొత్తం మీద 17,364 కేసులకు గాను, సుమారు 56 వేల కౌన్సెలింగ్‌ల ద్వారా దాదాపు 6,760 పెండింగ్ వివాదాలు సత్ఫలితాలను ఇచ్చాయి. తద్వారా రాష్ట్రంలో ఉమెన్స్ సేఫ్టీ విభాగంపై 91 శాతం మేర ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# భవిష్యత్ నగరం భాగ్యనగరమే

- పర్యావరణహితమైన సంస్థలకే సర్కార్ ప్రాధాన్యం
- 7 నెలల్లోనే పాలన భవనాలు పూర్తి చేశాం
- 10న సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జూన్ 7,(ప్రజా కలం)

హైదరాబాద్- సికింద్రాబాద్- సైబరాబాద్- ఫ్యూచర్ సిటీ ఇలా మహానగరంగా రూపుదిద్దుకుంటోందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తెలంగాణ ప్రజానీకం సహా దేశవిదేశీయులకు అనుకూలమైన హైదరాబాద్ నగరంపై ఒత్తిడి తగ్గించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీ పట్టణాన్ని ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తోందని అన్నారు.అర్థశతాబ్దానికి సరిపడ అవసరాలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ రోడ్లు, డ్రైనేజీ, వాటర్, విద్యుత్, పాలక భవనాలను నిర్మిస్తున్నారు.ఇప్పటికే పూర్తి అయిన ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్శిటీ భవనాలను ఈనెల 10న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని కె ఎల్ ఆర్ తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గానికి తలమానికంగా మారనున్న ఫ్యూచర్ సిటీని ఇవాళ ఆయన సందర్శించారు.ఫార్మా కాదు- గ్రీన్ ఫార్మా, పర్యావరణహితమైన సంస్థలకే తెలంగాణ సర్కార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రాధాన్యం ఇస్తున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు.బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రజలను, స్థానిక రైతులను ఆందోళనకు గురి చేయటం సరికాదని కిచ్చెన్న హితవు పలికారు.స్కిల్ యూనివర్శిటీ ద్వారా యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కె ఎల్ ఆర్ హామీ ఇచ్చారు.రైతులకు సైతం సవరించిన ధరల ప్రకారం డబ్బు, ప్లాట్లు ఇస్తామని ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## జూలూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఒంటెద్దు వెంకటేష్ నియామకం

భూదాన్ పోచంపల్లి జూన్ 7 ( ప్రజా కలం )

కాంగ్రెస్ పార్టీ జూలూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు ఒంటెద్దు వెంకటేష్ ని ఎన్నుకోబడింది. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీలో ఎలాంటి లోపాలు లేకుండా సర్దుకొని ముందుకు పార్టీని తీసుకెళ్తానని పెద్దల సమక్షంలో ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటానని అన్నారు. నూతన కార్యవర్గ ఉపాధ్యక్షులు



సిరిపాంగి గంగ య్య,.ప్రధాన కార్యదర్శి సందెని బాలకృష్ణ, కోశాధికారి గంగాపురం శివ, మైనార్టీ కార్యదర్శి ఎండి చాంద్ పాషా, సభ్యులుగా. దత్తాయి గూడెం శ్రీధర్.కమటి శరత్, కేతం నాగరాజు, మూటపురం ప్రభాకర్, చిలువేరు ఐలయ్య సందిని అఖిల్.కొత్తపల్లి శ్రీనివాస్, గువ్వల నాగరాజు నూతనంగా ఎనుకబడిన సభ్యులు.



## ఎంపీ రఘునందన్ రావు చొరవతో రూ.1.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిద్దిపేట ప్రజాకలం జూన్ 07.

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.1,26,500 విలువైన చెక్కులను బీజేపీ రాయపోల్ మండల అధ్యక్షుడు మంకిడి స్వామి ఆదివారం బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. టెంకంపేట్ గ్రామానికి చెందిన బొమ్మ నర్సయ్యకు రూ.50,500, ముంగిసపల్లి గ్రామానికి చెందిన మన్నే దుర్గయ్యకు రూ.23,000, బేగంపేట్ గ్రామానికి చెందిన యెంగారి లక్ష్మికి రూ.23,000, మంతూర్ గ్రామానికి చెందిన దరిపల్లి రాజుకు రూ.30,000 చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంకిడి స్వామి మాట్లాడుతూ, ఎంపీ రఘునందన్ రావు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎంపీ రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంకంపేట్ సర్పంచ్ వాసుదేవ్, వెంకటేష్ గౌడ్, నాగరాజు, సంజీవ్ రెడ్డి, రాజు, యెంగారి వెంకటేష్ గౌడ్, స్వామి గౌడ్, అప్పాయిపల్లి సర్పంచ్ పోసాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాష్ మెటల్ ఇండస్ట్రీస్ కంపెనీలో బ్యాటరీ లు దొంగతనం



భూదాన్ పోచంపల్లి జూన్ 7 ( ప్రజా కలం )

ఆకాష్ మెటల్ ఇండస్ట్రీస్ బ్యాటరీ కంపెనీలో శనివారం రోజు బ్యాటరీల దొంగతనం జరిగిందని సంస్థ మేనేజింగ్ పార్టనర్గా పనిచేస్తున్న పోలోజు రాజశేఖర్ తమ బ్యాటరీస్ కంపెనీ లో గల స్క్రాప్ బ్యాటరీస్ లెడ్ లను శనివారం ఉదయం తనకి చేయగా, ఉండాలసిన దానికంటే తక్కువ స్క్రాప్ బ్యాటరీస్ లెడ్ ఉన్నవి అని, కంపెనీలో దొంగతనం జరిగిందని పోచంపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోచంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం నారాయణ గిరి లో ఆకాష్ మెటల్ ఇండస్ట్రీస్ బ్యాటరీ కంపెనీలో మేనేజింగ్ పార్టనర్గా పనిచేస్తున్న పోలోజు రాజశేఖర్ సంస్థల దొంగతనం జరిగిందని సమాచారం ఇవ్వడంతో తోటి ఉద్యోగస్తులను విచారించగా కంపెనీలో పని చేసే సూపర్వైజర్స్ నల్లగట్ల శశికుమార్,రాపోలు భాస్కర్ వీరిద్దరూ కలిసి ప్రణాళికాబద్ధంగా వ్యూహం రచించి కంపెనీలో పనిచేసే కార్మికులని ఉపయోగించుకొని కంపెనీలో గల సీసం దిమ్మెలను(ఞాము౹ం ధ్రుతీం),కంపెనీ ప్రహరీ గోడ అవతలికి విసిరివేసి తర్వాత వేరే ఆటోలో వేసుకొని వెళ్లి బయట అమ్ముతున్నారు. ఈ విధంగా చాలాకాలంగా జరుగుతూ ఉంది గత రెండు మూడు నెలల నుండి సుమారుగా 25 మెట్రిక్ టన్నుల సీసంను స్టాక్ లో తగ్గినట్లుగా యాజమాన్యం గుర్తించింది. శనివారం ఉదయం కంపెనీ బయట సీసం దిమ్మెలను గమనించి కంపెనీలోని వారందరినీ విచారించగా సూపర్వైజర్స్ గా పని చేస్తున్న నల్లగట్ల శశి కుమార్, రాపోల్ భాస్కర్ కలిసి ఈ దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. ఈ విషయమై యాజమాన్యం వీరిద్దరిపై పోచంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఎస్సై భాస్కర్ రెడ్డి ప్రస్తుతం సూపర్వైజర్స్ ఇద్దరిని కూడా అదుపులోనికి తీసుకొని విచారిస్తున్నారు. అని అన్నారు.

## తెలంగాణ క్రికెట్ హక్కుల కోసం ప్రజాఉద్యమం -టీసీఏ సెక్రటరీ గురువారెడ్డి- ఇందిరా పార్క్ వద్ద ధర్నా




హైదరాబాద్, జూన్ 7:ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (HCA) నిర్వహిస్తున్న టీజీ-20 (TG-20) లీగ్‌కు ఎలాంటి చట్టబద్ధత లేదని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (ఙజూ) ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ క్రికెట్ హక్కుల కోసం నిర్వహించిన ప్రజా ఉద్యమ ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ, నియమావళి ప్రకారం హెచ్‌సీఏ సర్వసభ్య సమావేశంలో ఎన్నిక ద్వారానే గవర్నింగ్ కౌన్సిల్‌ను ఎన్నుకోవాలని,అలాగే బీసీసీఐ నుంచి లిఖితపూర్వక అనుమతి పొందాలని స్పష్టం చేశారు. కానీ, ప్రస్తుత స్వయం ప్రకటిత గవర్నింగ్ కౌన్సిల్ ఎలాంటి అనుమతులు లేకుండానే పర్మిషన్ వచ్చిందంటూ ప్రజలను మోసగిస్తోందని మండిపడ్డారు. నిబంధనల ఉల్లంఘన వల్ల హెచ్‌సీఏ గుర్తింపు రద్దు కావడమే కాకుండా, అందులో పాల్గొనే ఆటగాళు ,,అధికారుల పై నిషేధం పడే ప్రమాదం ఉందన్నారు.ఇది తిలక్ వర్మ, సిరాజ్ వంటి అంతర్జాతీయ ఆటగాళ్లకు సైతం వర్తిస్తుందని హెచ్చరించారు.ఆంధ్ర వలసవాదుల చేతుల్లో చిక్కుకుని బురదగుంటలా మారిన హెచ్‌సీఏను ప్రక్షాళన చేసే సత్తా కేవలం టీసీఏకే ఉందన్నారు.ఆగం రావుతో సహా గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులంతా క్రిమినల్స్ అని,క్రికెట్ పేరుతో తెలంగాణ జిల్లాలను అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హెచ్‌సీఏ కేవలం హైదరాబాద్‌కే పరిమితమైందని, దీనివల్ల గ్రామీణ, జిల్లా స్థాయి ప్రతిభావంతులైన ఆటగాళ్లు తీవ్రంగా నష్టపోతున్నారని గురువారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. టీజీ-20 లీగ్ నిర్వహణ, క్లబ్ సభ్యత్వాలు,అవినీతి ఆరోపణలు,ఆర్థిక లావాదేవీలపై ప్రభుత్వం,సీఐడీ (CID) చే సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, టీసీఏ కో-చైర్మన్ ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. జిల్లా క్రికెటర్లకు సమాన అవకాశాలు, పారదర్శక ఎంపికలు దక్కే వరకు, పిల్లల భవిష్యత్తు కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. టీసీఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ, సరైన అవకాశాలు లేక వేలాది మంది యువ క్రికెటర్ల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ, గుజరాత్, మహా రాష్ట్రల తరహాలోనే తెలంగాణలోనూ బహుళ క్రికెట్ అసోసియేషన్ల ద్వారా స్థానిక ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీసీఏ ప్రతినిధులు చిత్తరంజన్, యుగంధర్, జయపాల్, రామ్ చల్లా, వరుణ్ రెడ్డి, నరోత్తం రెడ్డి, ఝాన్సీ లక్ష్మి, శ్రీనివాస్, గౌరవ్ శర్మ, శశాంక్, అనూష,వినోద క్రికెటర్లు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## హన్మకొండ ఆల్ స్టైల్ కరాటే డో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి పాపయ్య ఎన్నిక...

హన్మకొండ జూన్ 7(ప్రజాకలం న్యూస్)

హన్మకొండలోని కేఎస్ఆర్ మినీ ఫంక్షన్ హాల్ (ఎన్ఐటీ సుబేదారి సమీపంలో) ఆదివారం హన్మకొండ ఆల్ స్టైల్ కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. టీఎస్కేడీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,పీసీసీ అధ్యక్షుని ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మారం కౌటిల్ రెడ్డిని గౌరవ అధ్యక్షుడిగా ఎంపిక చేయగా, గౌతం సందీప్‌ను కీలక బాధ్యతలకు ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సెన్సాయి నాయిని సదానందం, ప్రధాన కార్యదర్శిగా సెన్సాయి పాలకుర్తి పాపయ్య, ట్రెజరర్‌గా సెన్సాయి వి.నాగమహేశ్ ఎన్నికయ్యారు. టెక్నికల్ డైరెక్టర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ సభ్యులతో పాటు ఇతర పదవులకు కూడా పలువురు కరాటే మాస్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు కరాటే క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## సీఏ నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం..రైతుల ఆందోళన.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 07.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి, వీరానగర్ గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. సీఏ కృష్ణ నిర్లక్ష్యంతో నెలలుగా కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తూకం వేయకుండా నిల్వ ఉంచుతున్నారని ఆరోపించారు. రైతుల కథనం ప్రకారం, గోనెసంచులు సకాలంలో అందించడం లేదని, ధాన్యం జల్లిపట్టిన తర్వాత కూడా తూకం వేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. ఇప్పటికే కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తినా, మళ్లీ ఆరబోసినప్పటికీ కొనుగోలు చేయడం లేదని తెలిపారు. తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉన్నా తూకం వేయడం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో మంచినీటి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు లేవని, రైతులకు అందుబాటులో ఉండకుండా ఫోన్ కాల్స్ కూడా ఎత్తడం లేదని పేర్కొన్నారు. ముందుగా వచ్చిన ధాన్యాన్ని పక్కనపెట్టి ఇటీవల వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తున్నారని విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, పై అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డిపల్లి, వీరానగర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మహేంద్ర హిల్స్ భూ వివాదం,ముప్పై ఏళ్ల పోరాటం తేలని నవాబుల ఆస్తుల హక్కులు!

## కంటోన్మెంట్ బోర్డు అనుమతుల పై నిలదీసిన నవాబ్ ఫ్యామిలీ అసోసియేషన్.. సీబీఐని ఆశ్రయిస్తాం

**కంటోన్మెంట్:జూన్ 7: ప్రజాకలం ప్రతినిధి,**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని అత్యంత ఖరీదైన మహేంద్ర హిల్స్ భూములు వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. అసలు మారేడుపల్లి విలేజ్ నుంచి మహేంద్ర హిల్స్ ఎలా విడిపోయింది? ఎలాంటి గ్రామ పంచాయతీ (ఌా) అనుమతులు లేకుండానే సొసైటీ పేరుతో అక్కడ కాలనీలు ఎలా వెలిశాయో అధికారులు సమాధానం చెప్పాలని నవాబ్ ఫ్యామిలీ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వం, కంటోన్మెంట్ బోర్డును డిమాండ్ చేసింది. గత ముప్పై ఏళ్లుగా తమ భూముల కోసం చట్టపరమైన పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు.న్యాయ పోరాటం చేస్తుంటే కొందరు ఆయా భూములను అక్రమంగా ఆక్రమిం చుకొని అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు.

**అక్రమంగా చేతులు మారిన రికార్డులు**

1950 నాటి చట్టబద్ధమైన జూ-13, జూ-14 రికార్డుల ప్రకారం..తోకట్ట,మక్త పరిధిలోని సర్వే నెంబర్లు 157/1, 229, 232, 254 వంటి భూములు అస్మామాన్ జాహి, పైగా ఫ్యామిలీ, సాలార్‌జంగ్ నవాబుల సొంత ఆస్తులని లేగర్ అడ్వైజర్ అడ్వకెట్ అబుల్ తెలిపారు.నిజమైన వారసులు గా ఉన్నా ఆస్తిని అనుభవించే పరిస్థితి లేదన్నారు. అయితే, 1982-83 కాలంలో మహేంద్ర హిల్స్ సొసైటీ పేరుతో ఇక్కడి విలువైన భూములు అక్రమంగా చేతులు మారాయని బాధితులు ఆరోపిస్తున్నారు.తోకట్ట 157 సర్వే నెంబర్‌లో ప్రస్తుతం జరుగుతున్న పనులకు, మనోవికాస్ నగర్‌లోని 8 ఎకరాల పట్టాలకు కంటోన్మెంట్ బోర్డు ఏ అధికారంతో అనుమతులు ఇచ్చిందో సమాధానం చెప్పాలని వారు నిలదీస్తున్నారు.

**GLR రికార్డులకు చట్టబద్ధత లేదు:అధికారుల కుమ్మక్కు**

మహేంద్ర హిల్స్ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సొంత భూములు లేవని బాధితులు వాదిస్తున్నారు. కంటోన్మెంట్ అధికారులు చూపిస్తున్న జనరల్ ల్యాండ్ రికార్డ్స్ (GLR)కు చట్టబద్ధత లేదని,అసలైన రికార్డులన్నీ సీసీఎల్ఏ (CCLA) పరిధిలోనే ఉన్నాయని వారు స్పష్టం చేశారు.ఈ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కొందరు మధ్యవర్తులు బ్లాక్‌మెయిల్‌కు గురిచేశారని, కబ్జాదారులతో కొందరు బ్యూరోక్రాట్లు చేతులు కలిపారనే అనుమానాలు ఉన్నాయని నవాబ్ ఫ్యామిలీ అసోసియేషన్ ఆరోపించింది.

**ప్రజాప్రతినిధుల మౌనంపై ప్రశ్నలు.. రంగంలోకి సిబిఐ**

తమ భూముల పరిరక్షణ, న్యాయం కోసం ఇప్పటికే జజూా, కలెక్టర్, ఎవీణూా అధికారులకు నోటీసులు ఇచ్చామని వారసులు తెలిపారు.స్థానిక ఎంపీ,ఎమ్మెల్యేలు ప్రజల పక్షాన నిలబడుతున్నారా లేక కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారా అని వారు ప్రశ్నించారు.సివిల్ కోర్టుల్లో ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం లభించకపోవడంతో, వందల కోట్ల విలువైన ఈ భూ కుంభకోణం పై సమగ్ర విచారణ జరపాలని పైగా ఫ్యామిలీ కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI)ని ఆశ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, రికార్డులను పరిశీలించి ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపి అసలైన వారసులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నావాబ్స్ ఫ్యామిలీ అసోసియేషన్ ప్రెసిడెంట్జకీర్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ సైడ్ మహమ్మద్, సాదిక్ ఉద్దీన్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ గాఫుర్ అస్లాం, జాయిన్ సెక్రటరీ సైయిడ్, షాహబ్ ఉద్దీన్,మహమ్మద్ ఫైయాజ్, రఫీజ్ అక్రమ్,నరేష్, యెహోశివ, అశోక్, తదితరులు పాల్గొన్నారు..







## తెలంగాణ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టీజీ 20 కి సెలెక్ట్ అయిన గజ్వేల్ క్రీడాకారుడు బాకీ హిషాంత్ ప్రేమ్ చరణ్..

గజ్వేల్:07 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టీజీ 20 వారు నిర్వహించిన క్రీడాకారుల వేలంలో ఆదివారం హైదరాబాద్ ఛాంపియన్స్ మేనేజ్మెంట్ గజ్వేల్ పట్టణానికి చెందిన బాకీ హిషాంత్ ని 95,000 కి కొనుగోలు చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి సహాయం మరువలేనిదని బాకీ హిషాంత్ తెలిపారు.అతని కోచింగ్ ద్వారానే ఇంత ఎదిగానని తెలిపారు.తెలంగాణ క్రికెట్ ప్రీమియర్ లీగ్ బాకీ హిషాంత్ సెలెక్ట్ అయినందుకు తల్లిదండ్రులు బాకీ లావణ్య, స్వామీలు సంతోషం వ్యక్తం చేశారు.17 సంవత్సరాల లోపే తెలంగాణ క్రికెట్ ప్రీమియర్ టీజీ 20 లీగ్ కి సెలెక్ట్ అయినందుకు గజ్వేల్ పట్టణ ప్రజలు బాకీ హిషాంత్ కి అభినందనలు తెలిపారు.



# వేసవి సెలవుల్లో జీతాలు లేక

## 'ఉపాధి హామీ పనికి గురుకుల పార్ట్ టైం టీచర్లు'

**- అత్తెసరు జీతాలతో కుటుంబాలు గడవక తిప్పలు**

**- వేతనాలు పెంచడంతో పాటు వేసవి సెలవుల్లోనూ చెల్లించి ఆదుకోవాలని వేడుకోలు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 7 ప్రజా కలం : గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లకు కేవలం పాఠశాల నడిచినాన్ని రోజులు మాత్రమే వేతనం చెల్లిస్తారు. మిగతా వేసవి సెలవుల్లో వారికి ఎలాంటి జీతభత్యాలు చెల్లించరు. దీంతో తప్పని పరిస్థితుల్లో వారు వేసవి



సెలవుల్లో తమ కుటుంబాలను నడపడానికి 40 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతను కూడా లెక్కచేయకుండా ఉపాధి హామీ పనికి వెళ్తున్నారు. వారికి చెల్లించే అత్తెసరు జీతాలు సరిపోక తమ కుటుంబాలను పోషించ డానికి ఎన్నో తిప్పలు ఎదుర్కొంటున్నామని పేర్కొంటున్నారు. జీతాలు పెంచడంతో పాటు వేసవి సెలవుల్లోనూ తమ జీత భత్యాలు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమకు ప్రతి ఏట 25% వేతనాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇంక్రిమెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలి. కాని ఇవేవీ అమల్లో లేదు జరగడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా బోధిస్తూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడమే గాక, విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు రావడానికి కారకులవుతున్న తమకు వేతనాలు పెంచకుండా చిన్న చూపు చూస్తున్నారని వాపోతున్నారు. పని ఎక్కువ.. జీతం తక్కువ... అన్న విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేసి తమకు వేతనాలు పెంచాలని వారు కోరుతున్నారు.

# ప్రజా సౌకర్యాలే ప్రాధాన్యం

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జూన్ 07,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రశాంత్ హిల్స్, జిల్లెలగూడ డివిజన్‌లలో సుమారు రూ. 1.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీలు మరియు నివాస ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందితేనే ఆ ప్రాంతానికి మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు నియోజకవర్గాల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించబడేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతేకాకుండా, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీల్లో ఎలాంటి ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిస్థాయిలో పరిశీలించి, చెత్తాచెదారం, పూడిక మరియు వ్యర్థాలను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అనిల్ యాదవ్, సిద్దాల చిన్న బీరప్ప, లక్ష్మణ్ ముదిరాజ్, సిద్దాల అంజయ్య, మదారి రమేష్, విజయ్, గోపి యాదవ్, ప్రవీణ్ రెడ్డి, సునీత బాలరాజ్, లలిత జగన్, పంతంగి మాధవి, సుర్వీలత, బిందు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీవాసులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# జొన్న రైతులపై 'పరిమిత కొనుగోళ్ల కత్తి'



**- గతంలో ఎకరాకు 14 క్వింటాళ్లు కొనుగోలు - ప్రస్తుతం ఎకరాకు 10 క్వింటాళ్లే అంటూ లిమిట్**

**- ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి రాక.. - మిగతా జొన్నలు ఏం చేయాలని ప్రశ్నిస్తున్న రైతులు**

**- క్వింటాలుకు రూ.1800 నుంచి 2100 చొప్పున కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులు**

**- దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నా మంటూ జొన్న రైతుల ఆందోళన**

**- గతంలో మాదిరి ఎకరాకు 14 క్వింటాలు కొనుగోలు చేయాలని డిమాండ్**

**- ఖరీఫ్ సమీపిస్తున్న ఇంకా చాలా చోట్ల ప్రారంభం కానీ జొన్న కొనుగోలు కాంటాలు...**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 7 ప్రజా కలం : గత రబీ సీజన్లో రైతులు పండించిన జొన్న పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ చాలా చోట్ల ఇంకా కాంటాలు ప్రారంభం కాలేదు. దీంతో రైతులు తాము పండించిన జొన్న పంటను తమ ఇళ్లలో భద్రపరిచి పెట్టుకున్నారు. ఒకవైపు ఖరీఫ్ సమీపించి తోటి రైతులు వరి నారుమల్లు పోయడంతో పాటు దుక్కులు దున్నుకొని, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తుండగా జొన్న సాగు చేసిన రైతులు మాత్రం పండించిన పంట అమ్ముడుపోక తీవ్ర ఆందోళన గురవుతూ ఆవేదన చెందుతున్నారు. క్వింటాలు జొన్నలు రూ. 3699 రూపాయలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఎకరానికి 14 కింటాలు గతంలో కొనుగోలు చేయగా, ప్రస్తుతం కేవలం 10 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని కండిషన్ పెట్టింది. దీంతో ఎకరాకు సుమారు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, మిగతా జొన్నలను ఎక్కడ విక్రయించాలని రైతుల ప్రశ్నిస్తున్నారు. ఇది అదునుగా భావించిన ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలు జొన్నలను రూ. 1800 నుంచి 2100 మధ్యలో కొనుగోలు చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ఇంకా చాలా చోట్ల జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కాంటాలు



మాత్రం చేయడం లేదు. దీంతో జొన్న పండించిన రైతులు తమ జొన్నలు ఎప్పుడు కొనుగోలు చేస్తారో, తమ చేతికి డబ్బులు ఎప్పుడు వస్తాయని దిగులు చెందుతున్నారు. తోటి రైతులందరూ ఖరీఫ్ పనుల్లో నిమగ్నమై అన్ని వ్యవసాయ పనులు పూర్తి చేసుకుంటున్నప్పటికీ, తమ చేతిలో మాత్రం చిల్లిగవ్వలేక జొన్న కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నట్లు పలువురు రైతులు తెలిపారు. కొందరికి రైతుల అభిప్రాయాలు వారి మాటల్లోనే తెలుసుకుందాం....

**ఎకరాకు పదికింటలే కొంటామంటున్రు... మిగతావి ఎక్కడ అమ్మాలే...**

**- గోనె రమేష్, రైతు భిక్కనూర్.**

నేను నాలుగు ఎకరాల్లో జొన్న పంట సాగు చేశాను. ఎకరాకు 22 క్వింటళ్ల చొప్పున దిగుబడి వచ్చింది. మొత్తం 88 క్వింటాళ్లు అమ్మడానికి సిద్ధంగా ఉన్నాయి. కానీ సర్కారోళ్లు ఎకరాకు పది క్వింటాళ్ల చొప్పున 40 క్వింటాల్లే కొంటాం అంటుండ్రు. మిగతా 48 క్వింటాళ్లు ఎక్కడమ్మాలో అర్థం కావడం లేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారుల దగ్గరికి వెళ్తే తక్కువ ధరకు అడుగుతున్నారు. గతంలో ఎకరాకు 14 క్వింటాళ్ల చొప్పున కొనేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వమే పూర్తి స్థాయిలో జొన్నలు కొనుగోలు చేయాలి. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతాం.



**జొన్నలు ఎకరాకు 14 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలి**

**- ధ్యానబోయిన క్రిష్ణ రైతు, వడ్డేపల్లి. నిజాంసాగర్ మండలం.**

మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో జొన్నలను ఎకరాకు 10 క్వింటాల్లే కొంటాం అంటున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వం జొన్నలు ఎకరాకు 14 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసి తమను ఆదుకోవాలి. ఈ సంవత్సరం దిగుబడి అధికంగా రావడంతో ఆనందించాం. కానీ ప్రభుత్వం పెట్టిన పది క్వింటాళ్ల కండిషన్తో తీవ్రంగా నష్టపోతాం. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి పూర్తి స్థాయిలో జొన్నలు కొనుగోలు చేసి మమ్మల్ని ఆదుకోవాలి.



# ఉప్పల్ బీఆర్ఎస్‌లో బగ్గుమన్న అంతర్గత విభేదాలు

**- పార్టీ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కంటే కాంగ్రెస్ వాల్లే ఎక్కువ...**

**- ఎమ్మెల్యే తీరుతో ఉప్పల్లో బిఆర్ఎస్ కు తీరని నష్టం**

**- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఎమ్మెల్యే తీరు**

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిపై సీనియర్ నేతల ఫైర్!**



ఉప్పల్ జూన్ 8(ప్రజాకలం న్యూస్)

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు బగ్గుమన్నాయి. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీరు బిఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నదని సీనియర్ నేతలు ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్ మాట్లాడుతూ పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉప్పల్ డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు సమావేశమై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్,బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాల్సిన ప్రజాప్రతినిధి,కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉప్పల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించే కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొనకపోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఉప్పల్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఒక్కసారి కూడా పాల్గొనలేదని వారు విమర్శించారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పార్టీని వీడాలనుకుంటే నిరభ్యంతరంగా వెళ్లొచ్చని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి సహకరించినట్లుగా ఉందని ఆరోపించారు. ఈ కారణంగా ఉప్పల్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశకు గురై పార్టీని వీడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉప్పల్‌తో పాటు ఇతర డివిజన్లలో కూడా పార్టీకి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకుల కంటే కాంగ్రెస్ నాయకులే ఎక్కువగా కనిపిస్తున్నారని,ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అధిష్ఠానానికి ప్రాధాన్యత తగ్గించి కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం కల్పించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు డివిజన్ కమిటీలను రద్దు చేసినప్పటికీ, అధిష్ఠానం నిర్ణయాలను పక్కనపెట్టి ఎమ్మెల్యే తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు డివిజన్ అధ్యక్ష పదవులు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో

నాయకులు సంతోష్ రెడ్డి, టంటం వీరేశ్,అన్య వెంకటేష్,సత్యపాల్ రెడ్డి,వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013 Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com